PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 72 | విజయవాడ, గురువారం 12 అక్టోబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada,Thursday 12 October 2023 | Rs

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- సర్క్యులర్ 64ను రద్దు చేయాలి
- ముగిసిన 36 గంటల యానిమేటర్ల నిరసన దీక్షలు

3

రోహిత్ కెప్టెన్సీ ఇన్నింగ్స్

- సెంచరీతోపాటు అత్యధిక సిక్సర్లు హిట్‌మన్ పేర
- బుమ్రాకు నాలుగు వికెట్లు
- ఆఫ్ఘనిస్తాన్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

8

హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు నలుగురు నూతన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. సీనియర్ న్యాయవాదులు హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్‌ను హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రతిపాదనలకు సిజెఐ డివై చంద్రచూడ్ సారథ్యంలోని కొలీజియం ఆమోదం తెలిపింది. మొత్తంగా వివిధ హైకోర్టులకు జడ్జీలుగా 13 మంది పేర్లను కొలీజియం సిఫార్సు చేసింది. ఢిల్లీ హైకోర్టు జడ్జీలుగా జ్యుడిషియల్ అధికారులు శలిందర్ కౌర్, రవిందర్ దుడేజను సిఫార్సు చేసింది. ఈ జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. కేంద్ర న్యాయశాఖ ఆమోదం లభించాల్సి ఉంది.

హరినాథ్ నూనెపల్లి

సుప్రీంకోర్టు కొలీజియంలోని న్యాయమూర్తులు హరినాథ్ నూనెపల్లిని హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఆయనపై ఎటువంటి ప్రతికూలతను సూచించలేదు. అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సంబంధిత వాస్తవాలు, మిగతా 7లో

3 వారాల్లో ఫార్మసీ కౌన్సెలింగ్

హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఫార్మసీ కౌన్సెలింగ్‌ను మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో బి-ఫార్మ, డి-ఫార్మలో సీట్ల భర్తీకి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహణ జాప్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఫార్మసీ కళాశాలల అసోసియేషన్‌తోపాటు కొన్ని కళాశాలలు హైకోర్టులో పిటిషన్ వేశాయి. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. అన్ని కళాశాలలకూ మూడు వారాల్లోపు కౌన్సెలింగ్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఎపి ఉన్నత విద్య పర్యవేక్షణ, నియంత్రణ కమిషన్, ఇఎపిసెట్ కన్వీనర్, జెఎన్‌టియు కాకినాడ, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కళాశాలల వారీ సీట్లకు ఫార్మసీ కౌన్సెలింగ్ ఆఫ్ ఇండియా (పిసిఐ) అనుమతివ్వాలి. ఈ అనుమతి లేకపోవడం తో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశాల పరీక్ష (ఇఎపిసెట్) కన్వీనర్ కౌన్సెలింగ్ తేదీలను ఇప్పటి వరకు ప్రకటించలేదు. దీంతో కౌన్సెలింగ్ నిర్వహణ కోసం విద్యార్థులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతియేటా అక్టోబరు నాటికి కౌన్సెలింగ్ పూర్తయి తరగతులు ప్రారంభమవుతాయి. రాష్ట్రంలో సుమారు 193 ఫార్మ కళాశాలలు ఉండగా, దాదాపు 11 వేల సీట్ల వరకు అందుబాటులో ఉన్నాయి. పిసిఐ అనుమతులు జారీ జాప్యం కావడంతో ఇప్పటి వరకు కనీసం తేదీలను కూడా ఉన్నత విద్యాశాఖ ప్రకటించలేకపోయింది. కళాశాలలు వ్యక్తిగతంగా పిసిఐ నుంచి అనుమతులు తీసు కోవాలని ఇఎపిసెట్ కన్వీనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో అనుమతులు కోసం కళాశాలలు కోర్టు ను ఆశ్రయించాయి. హైకోర్టు తీర్పు పట్ల కళాశాలల అసోసియేషన్ కార్యదర్శి పద్మనాభ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కళాశాలల ఫీజులు పెంపు

కళాశాలలు చెల్లించే ఫీజును పిసిఐ భారీగా పెంచింది. రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఈ అంశంపై చర్చించలేదు. కోర్సులను బట్టి కళాశాలల ఫీజులు మారుతాయి. ఉదాహరణకు గతంలో రూ.2 లక్షలు ఉన్న ఫీజును రూ.8 లక్షలకు పెంచింది. ఈ ఫీజులను తగ్గించాలని పిసిఐకు ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ పలుమార్లు లేఖలు రాసింది. అయినా స్పందన లేకపోవడంతో ఫీజుల పెంపు అంశంపై అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ అంశం కూడా కోర్టులో పెండింగ్‌లో ఉంది. కోర్టు తీర్పు వచ్చే వరకు పాత ఫీజులనే అనుమతించాలని ఇటీవల కోర్టు తెలిపింది.

లాసెట్‌కు రాని అనుమతి

రాష్ట్రంలో లా సీట్ల వివరాలను కూడా బార్ కౌన్సెలింగ్ ఆఫ్ ఇండియా (బిసిఐ) వెల్లడించలేదు. దీంతో లాసెట్-2023 కౌన్సెలింగ్ తేదీలను ఉన్నత విద్య ప్రకటించలేదు. లాసెట్ కౌన్సెలింగ్ కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఈ పరీక్షకు సుమారు 15 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు.

అమిత్‌షాతో లోకేష్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ బుధవారం రాత్రి కలిశారు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సిఐడి రెండో రోజు విచారణ అనంతరం బుధవారం సాయంత్రం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో లోకేష్ ఢిల్లీ వెళ్లారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితో కలిసి ఆయన అమిత్ షాతో భేటీ అయ్యారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ కుటుంబాన్ని, తమ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకొని కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ లోకేష్ ఫిర్యాదు చేశారు. తన తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణిని సైతం ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ ఆంధ్రా పరిణామాలను గమనిస్తున్నామని తెలిపారు.

చలో విశాఖ

- ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్ష పేరిట సిఎం క్యాంప్ ఆఫీస్ తరలింపు
- మంత్రులు, ఉన్నతాధికారులకూ వసతి
- త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- జిఓ విడుదల

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం విశాఖలో శరవేగంగా నిర్మాణమవుతున్న పర్యాటక శాఖ అతిథి గృహం

ప్రజాశక్తి - అమరావతి

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసే పేరిట ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని విశాఖపట్నంకు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సిఎంతో పాటు మంత్రులు, ఇతర ఉన్నతాధికారులకు కార్యాలయాలు, వసతి సదుపాయాలను కూడా విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి జిఓఆర్‌టి నెంబర్ 2015ను బుధవారం జారీ చేశారు. పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి, సాధారణ పరిపాలనశాఖకు చెందిన మానవ వనరుల విభాగ కార్యదర్శులను ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. 'ఈ కమిటీ తక్షణమే పని ప్రారంభించి సాధారణ పరిపాలన శాఖకు నివేదికను సమర్పిస్తుంది' అని జిఓలో పేర్కొన్నారు. దసరా నాటికి విశాఖకు పరిపాలనను తరలిస్తామని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలను అధికారికంగా ధ్రువీకరించలేదు. ఆ వ్యాఖ్యలకు తగినట్లుగానే తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే, పాలనను తరలిస్తున్నట్లు పేర్కొనకుండా, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం క్యాంపు కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జిఓలో ఏముంది...?

'ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు తరచూ ఆ ప్రాంతంలో పర్యటించాల్సి వస్తుంది. ఆ సమయాల్లో ఉన్నత అధికారులు కూడా ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి పర్యటించడంతోపాటు, రాత్రి పూట కూడా అక్కడే బస చేయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు జరిపేందుకు మిగతా 2లో

ఆ రెండు కేసుల్లో బాబును అరెస్టు చేయొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్మెంట్ మార్పు, అంగళ్లు కేసుల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయొద్దని హైకోర్టు బుధవారం వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. అంగళ్లు పోలీసులు నమోదు చేసిన కేసులో ఈ నెల 12వ తేదీ వరకు చంద్రబాబును అరెస్టు చేయరాదని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ఈ నెల 16 వరకు వరకు అరెస్టు చేయరాదని సిఐడికి ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ నెల 16 వరకు ఎసిబి కోర్టులో సిఐడి దాఖలు చేసిన పిటి వారెంట్‌పై విచారణను వాయిదా వేసింది. ఈలోగా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదని ఎసిబి కోర్టును ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

తృణ ధాన్యాల కొనుగోలుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతుల నుంచి తృణ ధాన్యాల (మిల్లెట్స్) కొనుగోలును పెంచేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేయాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని యూనిట్లను ఉపయోగించుకుని ఈ మిల్లెట్స్‌ను ప్రాసెస్ చేయాలన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం వ్యవసాయం, అనుబంధ రంగాలు, పౌరసరఫరాలశాఖలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిడిఎస్ ద్వారా మిల్లెట్స్‌ను ప్రజలకు పంపిణీ చేయాలని, వాటి వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై కరపత్రాలతో అవగాహన కల్పించాలని సూచించారు. ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిఎల్‌టి రూపంలో క్వింటాకు సుమారు రూ.250లపైనే అదనంగా రైతులకు లభిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో మిల్లర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నివారించాలని సిఎం ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు మిల్లర్లను ఆశ్రయించాల్సిన అవసరం రాకూడదన్నారు. ఆర్‌బికెల స్థాయిలో భూసార పరీక్షలు చేసేలా అధికారులు అడుగులు వేయాలన్నారు. ఇందుకు అవసరమైన పరికరాలు ఆర్‌బికెల్లో ఉంచేలా చూడాలన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పంటవేసే ముందు భూసార పరీక్షలు జరగాలని, ఆ మేరకు సర్టిఫికెట్ ఇచ్చేలా ఉండాలని సిఎం చెప్పారు. భూసార పరీక్షల ఆధారంగా ఏ పంటలు వేయాలి? ఏయే రకాల ఎరువులు ఎంత మోతాదులో వేయాలన్న దానిపై రైతులకు పూర్తి వివరాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

చేయూత కింద మహిళల కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగాలని, సుస్థిర జీవనోపాధి మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ అంశంపై నిరంతరం సమీక్ష జరగాలని సిఎం పేర్కొన్నారు. చేయూత కింద ఇస్తున్న నగదుకు అదనంగా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలన్నారు. అమూల్ మిగతా 2లో

తంజావూరు విశ్వ విద్యాలయానికి స్వామినాథన్ పేరు

చెన్నై: తంజావూరులోని వ్యవసాయ కళాశాల, పరిశోధనా సంస్థకు ఇటీవల మరణించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని బుధవారం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. అలాగే తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రోపగేషన్, జెనిటిక్స్ విభాగాల్లో టాపర్లుగా విద్యార్థులకు స్వామినాథన్ పేరిట అవార్డు అందచేస్తామని చేస్తామని వెల్లడించారు. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొందిన స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

కేంద్రం కౌలు రైతులను ఆదుకోవాలి

రాష్ట్ర సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కౌలు రైతులు లేకుండా ఏ వ్యవసాయమూ సాగడం లేదని, నూటికి 80 శాతం మంది వాస్తవ సాగుదారులుగా కౌలు రైతు రైతులే ఉన్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని షాదీఖానా భవనంలో బుధవారం సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన కౌలురైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో వి.శ్రీనివాసరావు ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. కౌలు రైతులను గుర్తించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత రైతుల అప్పులు, ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని తెలిపారు. కనీసం బడ్జెట్లో కూడా కౌలు రైతుల ప్రస్తావన తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రం అసమర్థత, చేతకానితనం, వివక్షత వల్ల కౌలు రైతులకు అన్నింటా అన్యాయం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కనీస గుర్తింపు కార్డులివ్వకుండా అన్యాయం చేస్తోందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 25 లక్షల కౌలు రైతులు ఉంటే, వారిలో 5.20 లక్షల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు ఇచ్చారని తెలిపారు. 1.80 లక్షల మందికి మాత్రమే బ్యాంకులు రుణాలు వచ్చాయన్నారు. అవి కూడా నకిలీ గుర్తింపు కార్డులు తెచ్చుకుని భూస్వాములు, ధనికులు మాత్రమే లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. ఇలాంటి ఫేక్ కార్డులన్నీ తీసేస్తే లక్షలోపే వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రుణాలు అందుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది వర్షాభావంతో పంటలు సక్రమంగా పండని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఉత్పత్తి కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కౌలు రైతులను ఆదుకోవడానికి చట్ట సవరణ చేయాలని, ప్రభుత్వం రుణ విమోచన చట్టాన్ని తీసుకొచ్చి ఆదుకోవాలని, ప్రత్యేక కౌలు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో మిగతా 2లో

ధాన్యం దిగుబడులు దిగువకే

- అంచనాల్లో 5 లక్షల టన్నులకు కోత
- విలువ రూ.10 వేల కోట్లు
- ఉత్పాదకత తగ్గితే మరింత నష్టం
- కనిష్ట సాగు ఇప్పుడే
- బియ్యం ధరలకు రెక్కలు!

పదేళ్లల్లో ఖరీఫ్ వరి

సీజన్	సాగు లక్షల ఎకరాలు	ఉత్పత్తి లక్షల టన్నులు	ఉత్పాదకత ఎకరాకు కిలోలు
2014	40.87	76.46	1,871
2015	34.97	61.55	1,761
2016	38.00	78.50	2,066
2017	36.92	74.12	2,008
2018	39.10	78.65	2,012
2019	38.15	80.13	2,100
2020	40.02	67.60	1,689
2021	40.77	70.19	1,721
2022	36.30	78.03	2,150
2023 (అంచనా)	34.00	62.26	1,845

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఈ మారు ఖరీఫ్‌లో ముందుగా అనుకున్నదానిలో కనీసం ఐదు లక్షల టన్నుల వరి ధాన్యం దిగుబడులు తగ్గనున్నాయి. ఈ సీజన్‌లో 67.43 లక్షల టన్నులు ఆశించగా 62.43 రావొచ్చని చెబుతున్నారు. తగ్గనున్న ధాన్యం విలువ సుమారు రూ.పది వేల కోట్లని అంచనా. సేద్యం తగ్గడం వలన ఈ క్షీణత ఏర్పడుతోంది. ఈ అంచనాలకు ఆగస్టులో వేసిన ఉత్పాదకత గణాంకాలు ప్రాతిపదిక. వాతావరణ పరిస్థితుల కారణంగా ఉత్పాదకత తగ్గితే ధాన్యం ఉత్పత్తి ఇంకా పడిపోతుంది. 2023-24 ఖరీఫ్‌లో 36.55 లక్షల ఎకరాల్లో వరి సాగు ద్వారా 67.43 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని ఆశించారు. సగటు ఉత్పాదకత ఎకరాకు 1,845 కిలోలు లభిస్తాయన్నారు. కాగా అంచనా వేసిన సాగులో దాదాపు రెండున్నర లక్షల ఎకరాలు తగ్గుతోంది. ఫలితంగా ఉత్పత్తి సైతం తగ్గుతుంది. అకాల వర్షాలు, వర్షాభావం, డ్రైస్పెల్స్, సాగునీటి కొరత, కాల్వల చివరి భూములకు నీరు అందకపోవడం, విద్యుత్ కోతలు, తెగుళ్ల వరి పైరుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అందువలన కొన్ని చోట్ల త్పాదకత తగ్గుతుందని చెబుతున్నారు. సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు ఉత్పాదకత కూడా తగ్గితే ధాన్యం ఉత్పత్తి ముందస్తు అంచనాల కంటే మరింత తగ్గే అవకాశం ఉంది. ఇదిఇలా ఉండగా ఇప్పటికే బియ్యం ధరలు కొన్ని నెలలుగా ఎన్నడూ లేని విధంగా పెరుగుతున్నాయి. స్థానికంగా ధాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గే పక్షంలో బియ్యం ధరలు ఇంకా ప్రజలకు మంట పుట్టిస్తాయి.

ఇప్పుడే తక్కువ విస్తీర్ణం

రాష్ట్ర విభజన తర్వాత గడచిన పది ఖరీఫ్ సీజన్లలోకెల్ల ఇప్పుడే కనిష్ట వరి సాగు నమోదైంది. గరిష్ట సాగు 2014-15లో జరిగింది. కనిష్ట ధాన్యం ఉత్పత్తి 2015-16లో వచ్చింది. కనిష్ట ఉత్పాదకత 2020-21లో లభించింది. రాష్ట్రంలో వరి సాగు తగ్గడం ఆందోళన కలిగించే విషయం. వరుసగా మూడేళ్లలో ఈ ధోరణి కనిపిస్తోంది. సాగు, ఉత్పత్తి, ఉత్పాదకతలో స్థిరత్వం ఉండట్లేదు. కోస్తాలో చేపలు, రొయ్యల చెరువుల ప్రభావం వరి సాగు తగ్గడానికి ఒక కారణంగా కనిపిస్తోంది. తుపాన్లు, వరదలు, వర్షాభావం, తెగుళ్లు, గిట్టుబాటు ధర మిగతా 2లో

రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్పు

న్యూఢిల్లీ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ మారింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్ 25కి మారుస్తూ బుధవారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 9న తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 23 (గురువారం) జరగాల్సి ఉంది. ఇదేరోజు అక్కడ దేవ్ ఉథాని ఏకాదశి పండగ జరుపుకుంటారు. అలాగే ఇదే రోజున రాష్ట్రంలో 50వేల కంటే ఎక్కువ వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున వివాహాలు నిర్వహించుకోవడాని ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఇసికి విజ్ఞప్తులు వచ్చాయి. రవాణా సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో పాటు ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశాలు ఉండొచ్చని.. అందువల్ల పోలింగ్ తేదీ మార్చాలంటూ వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఇసి తెలిపింది.

'మేరా యువ భారత్'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా 'మేరా యువ భారత్ (మై భారత్)' పేరిట కొత్త కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. మేరా యువ భారత్ (మై భారత్) పేరిట ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన వేదిక ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మై భారత్ ప్రాథమిక లక్ష్యమని తెలిపారు. యువత తమకు కావాల్సిన అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న భారత్ నిర్మించడంలో ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ వేదిక ద్వారా 15-29 మధ్య వయసు ఉన్న వారికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఖనిజాలకు రాయల్టీ రేట్లు నిర్ణయం

బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశంలో కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు 3 శాతం, అరుదుగా లభించే ఖనిజాలకు (ఆర్ఈఈ) 1 శాతం చొప్పున రాయల్టీ విధించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మూడు ఖనిజాలకు దేశంలోనే తొలిసారిగా కేంద్రం వేలం నిర్వహించబోతోంది. ఈ వేలం వల్ల ఖనిజాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తాయి.

గాజాలో ఏకైక పవర్ ప్లాంట్ షట్‌డౌన్

- భూతల దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయిల్
- 1,055కు పెరిగిన పాలస్తీనా మృతుల సంఖ్య

8

రెండో రోజు 6 గంటలు.. 47 ప్రశ్నలు

- ముగిసిన లోకేష్ సిఐడి విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెండో రోజు విచారణ బుధవారం ముగిసింది. ఉదయం పది గంటలకు ముందే తాడేపల్లిలోని సిఐడి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న లోకేష్‌ను పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విచారించారు. మధ్యాహ్నం గంట భోజన విరామం ఇచ్చి ఆరు గంటలపాటు లోకేష్‌ను సిఐడి విచారించింది. మొదటి రోజు 50 ప్రశ్నలను అడిగిన సిఐడి, రెండో రోజు ఇన్నర్‌రింగ్ రోడ్డును పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపుతూ.. 47 ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.

నా తల్లి ఐటి రిటర్న్‌లు ఎలా వచ్చాయి? : లోకేష్

సిఐడి విచారణ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. తమను ప్రభుత్వం వేధిస్తోందన్నారు. ఇప్పటి వరకూ స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి సాక్ష్యాలను సిఐడి చూపలేకపోయిందన్నారు.

మొదట రూ.3,200 కోట్లు అని ఆ తర్వాత రూ.370 కోట్లు అని, ఇప్పుడు తమ పార్టీ సభ్యత్వ రుసుముల మొత్తం రూ.27 కోట్లను చూపి ఇదే ఆధారమంటున్నారని అన్నారు. ఈ కేసులో ఎగ్జిక్యూటివ్ అధికారులు అయిన అజయ్ కల్లాం, గుజరాత్‌కు వెళ్లి సిమెన్స్ ప్రాజెక్టు బాగుందని నివేదిక ఇచ్చిన ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు లేవన్నారు.

సిఐడి కార్యాలయం బయట లోకేష్‌తో కరచాలనం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

పాలసీ మేకర్ అయిన నాటి ముఖ్యమంత్రిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తమకు గానీ, తన తల్లీదండ్రుల ఖాతాల్లోగానీ, చివరకు బంధువుల ఖాతాల్లోగానీ ఒక్క రూపాయి వచ్చినా చూపించాలని సవాల్ చేశారు. విచారణ సందర్భంగా ఈ కేసులో సంబంధం లేని తన తల్లి భువనేశ్వరి ఐటి రిటర్న్‌లు చూపారని, వారు ఐటి రిటర్న్‌లు ఎలా తీసుకున్నారో చట్టపరంగా పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో భాగంగా రెండో రోజు కూడా మొదటి రోజు ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారని అన్నారు. అప్పట్లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్ రోడ్డు వస్తే హెరిటేజ్ భూములు పోతున్నాయని తనకు ఓ నిజం ఈ విచారణలో తెలిసిందన్నారు. లింగమనేని రమేష్‌కు అద్దె చెల్లింపులపై తనను ప్రశ్నించారని, అద్దెకు తీసుకోవడం క్విడ్ ప్రోకో కిందకు ఎలా వస్తుందని అన్నారు. సిఆర్‌డిఎ, రాజధాని ఎంపిక నిర్ణయం వంటి తన శాఖకు సంబంధం లేని ప్రశ్నలు అడిగారని తెలిపారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయాలు, జిఓలు కోర్టు ఆదేశాలతో 99 ప్లాట్లకు ఇచ్చిన రిలాక్సేషన్ గురించి అడిగారన్నారు. హైకోర్టు ఒకరోజు విచారణే అని చెప్పినా సిఐడి అధికారుల నోటీసు మేరకు రెండోరోజూ విచారణకు హాజరయ్యానని, మూడోసారి విచారణకు పిలిచినా హాజరవుతానని తెలిపారు.

ఐదు గంటల పాటు పునీత్‌ను విచారించిన సిఐడి

ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో మాజీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌ను సిఐడి అధికారులు ఐదు గంటలపాటు విచారించారు. గురువారం మరోసారి విచారణకు రావాలని తెలిపారు.

నేడు 5 లక్షల సామూహిక గృహ ప్రవేశాలు

- సామర్లకోటకు సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఐదు లక్షల సామూహిక గృహ ప్రవేశాలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి సామర్లకోటకు చేరుకుంటారు. అక్కడ జగనన్న కాలనీల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు. సామర్లకోట వెంచర్‌లో 2,289 ఇళ్లు నిర్మించారు. మరో 752 ఇళ్లు రూఫ్‌లెవల్ పూర్తయ్యాయి.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

టిడిపి అధ్యక్షులుగా పనిచేస్తున్న పురందేశ్వరి

- సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాత పురందేశ్వరి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా కాకుండా టిడిపి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌టిఆర్‌ను పదవి నుంచి దించేసే ఘటన నుంచి చంద్రబాబుకు పురందేశ్వరి అండగా ఉంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో వున్నప్పుడు కేంద్ర మంత్రిగా అండగా నిలిచారన్నారు. ఇప్పుడు కూడా ఢిల్లీకి వెళ్లి చంద్రబాబును రక్షించాలని తాపత్రయం పడుతున్నారన్నారు. అమరావతి అంతా కుట్ర అని తాము మొదటి నుంచి చెబుతున్న మాటలు వాస్తవాలు అవుతున్నాయని, ఒక్కో స్కామ్ వెలుగులోకి వస్తోందని అన్నారు. నేరం జరగలేదని చంద్రబాబు నిరూపించగలరా? అని ప్రశ్నించారు. ఈ కేసులో చంద్రబాబుతో సంబంధం వున్న పెండ్యాల శ్రీనివాస్, పార్థసాని రాత్రికి రాత్రే దేశం వదిలి పారిపోయారని విమర్శించారు.

దర్యాప్తు అధికారి మార్పు రాజకీయ కుట్రే

- టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు విచారణ చేస్తున్న అధికారిని ఉన్నఫలంగా మార్చడం వెనుక రాజకీయ కుట్ర ఉందని టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. ఎఎస్‌పి స్థాయి అధికారి జయరాజ్ స్థానంలో డిఎస్‌పి స్థాయి విజయభాస్కర్‌ను ఎందుకు నియమించిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వం మోపే అభియోగాలు, అభాండాలకు టిడిపి ఎప్పటికప్పుడు ఆధారాలతో సహా సమాధానం చెబుతూనే ఉందన్నారు. మంత్రులు అంబటి రాంబాబు, అమర్‌నాథ్ వ్యాఖ్యలు వారి అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు.

నారాయణ పిటిషన్ మూసివేత

ప్రజాశక్తి-అమరావతి

ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ కేసు విచారణలో భాగంగా ఈ నెల 4న తమ ఎదుట హాజరుకావాలని సిఐడి ఇచ్చిన నోటీసును సవాల్ చేస్తూ మాజీ మంత్రి పి నారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణను మూసేసింది. పిటిషనర్‌కు తిరిగి నోటీసులు ఇస్తే గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించింది. పిటిషన్‌ను ఇంటి వద్దనే విచారణ చేయాలని జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. నోటీసులోని తేదీ గడువు ముగిసిన కారణంగా పిటిషన్ నిరర్ధకం అవుతుందని సిఐడి తరపున అదనపు పిపి దుష్యంత్‌రెడ్డి చెప్పారు. తిరిగి నోటీసు ఇస్తే నిబంధనల్ని అమలు చేస్తామన్న హామీని హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది.

ధాన్యం దిగుబడులు దిగువకే

(మొదటి పేజీ తరువాయి)

లేమి వలన వరి సాగు పట్ల రైతుల్లో కొంత వరకు నిర్లిప్తత నెలకొంటోందన్న ప్రచారం సాగుతోంది.

సమస్యలెన్నో

డెల్టా కాల్వలకు ఇంతకుముందు సంవత్సరాలతో పోల్చితే ఈ తడవ ముందుగానే నీరు విడుదల చేశారు. ప్రకాశం బ్యారేజికి పై నుంచి నీటి ప్రవాహం తక్కువ రావడం, ఎగువనున్న శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులలో తగినంతగా నీటి నిల్వలు లేని కారణంగా మూడేళ్లుగా మూతపెట్టిన పట్టిసీమ మోటార్ల దుమ్ముదులిపి గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజికి తరలించి కృష్ణా డెల్టాను కొంత వరకు ఆదుకుంటున్నారు. సాగర్ కుడికాల్వ ఆయకట్టులో వరి సాగుకు బంద్ పెట్టారు. కెసి కెనాల్ ఆయకట్టుకు నీరు రాక ఉమ్మడి కర్నూలు, కడపలో వరి సాగు లేదు. కరువు పరిస్థితులతో వర్షాధారంపై ఆధారపడ్డ వరి విస్తీర్ణం బాగా దిగజారింది. భూగర్భ జలాలున్నా, ఉచిత విద్యుత్ ఇస్తున్నా కోతల కారణంగా సాగు సాగట్లేదు.

ఉసూరుమంటున్న యువత

- జాబ్ మేళాలో అరకొర రిజిస్ట్రేషన్లు
- హాజరైన వారిలో కొద్దిమందికే ఆఫర్ లెటర్లు
- నినాదంగానే మారిన స్థానిక యువతకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-అమరామతి బ్యూరో

యువతలో ఆశలు రేపుతున్న జాబ్‌మేళా ఆర్భాటాలతో ప్రారంభమై చివరికి ఊసూరుమనిపిస్తోంది. ఉత్సాహంగా అక్కడకు వెళ్లినవారు నిరుత్సాహంగా బయటకు వస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబ్‌మేళాలో వేలకొలది ఉద్యోగాలతో కంపెనీలు వస్తున్నాయని ఊదరగొడుతున్నా.. 10 శాతం కూడా ప్రైవేటు కంపెనీలు స్థానిక యువతను ఉద్యోగంలోకి తీసుకోవడం లేదు. కొద్దిమందికి ఆఫర్ లెటర్లిచ్చి చేతులు దులుపుకుంటున్నాయనే విమర్శలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, సాధారణ డిగ్రీల్లో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు ఉత్తీర్ణులైతే అందులో 30 శాతం విద్యార్థులు ఉపాధి కల్పనా కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవడం లేదు. డిప్లమో, ఐటిఐ, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రిజిస్ట్రేషన్లు చేసుకుంటే రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతుంది. నిరుద్యోగుల సంఖ్య తగ్గించి చూపేందుకు ఆఫ్‌లైన్‌లో నమోదైన వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. మేళాల్లో లభిస్తున్న వేతనాలు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు మాత్రమే ఉండటంతో చాలా మంది స్కిల్ ఉన్న యువత ఉద్యోగం మానేసి, ఇతర ఉద్యోగాలు వెతుక్కుంటూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఇప్పటి వరకు 13,250 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోగా.. వీరిలో ఐదువేల మంది మాత్రమే జాబ్‌మేళాకు హాజరయ్యారు. వీరిలో 30 శాతం మందికి ఉద్యోగాలు వచ్చినట్లుగా నిర్వాహకులు ప్రకటించారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సుమారు మూడువేల మంది జాబ్‌మేళాల్లో పేర్లు నమెదు చేసుకోగా, ఇందులో 350 మందికి మాత్రమే ఉద్యోగాలిచ్చామని ప్రకటించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 28 వేల మందికి పైగా నిరుద్యోగులు జాబ్‌మేళాలో పేర్లు నమోదు చేసుకోగా, అందులో 1,200 మందికి మాత్రమే ఆఫర్ లెటర్లిచ్చారు. చిత్తూరు జిల్లాలో 34 వేల మంది నిరుద్యోగులు నమోదు చేసుకోగా, అసలు జాబ్‌మేళాను సక్రమంగా నిర్వహించిన దాఖలాల్లేవు. వైఎస్ఆర్ కడప జిల్లాలో 2020లో నిర్వహించిన జాబ్‌మేళాలో తొమ్మిది వేలమంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకోగా, మూడువేల మందికి మాత్రమే ఆఫర్ లెటర్లు చేతిలో పెట్టారు. ప్రకాశం జిల్లాలో 59 వేల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్లు చేసుకోగా, అందులో 28 వేల మంది మాత్రమే రెన్యువల్ చేసుకున్నారు. గతంలో ఏటా 12 వేల మంది అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోగా, ఇప్పుడు ఈ సంఖ్య 1,500కు పడిపోయింది. ఇలా అన్ని జిల్లాల్లోనూ నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తూనే ఉంది. స్థానిక యువతకు స్థానిక ఉద్యోగాలు అనే ప్రభుత్వ నినాదం కేవలం నినాదంగానే మిగిలిపోయింది.

తెలంగాణలో కలెక్టర్లు, ఎస్‌పిలపై బదిలీ వేటు

- నేటి సాయంత్రానికి ప్యానెల్ పంపాలని ఇసి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలువురు కలెక్టర్లు, ఎస్‌పిలు, పోలీస్ కమిషనర్లపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది.

ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం (సిఇఒ) అధికారులు ఈ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. దానికి తోడు పలు రాజకీయపార్టీలు కూడా ఉన్నతాధికారులను బదిలీ చేయాలని సిఇసికి ఫిర్యాదు చేశాయి. ఈనేపథ్యంలో పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల్ని బదిలీ చేయాలనీ, దీనికి సంబంధించి గురువారం సాయంత్రం ఐదు గంటల లోపు ఆయా అధికారుల్ని ప్యానెల్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. బదిలీ వేటుకు గురైన వారిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, యాదాద్రి- భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ రంగనాథ్, నిజామాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ టికె శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ సంచాలకుడు ముషారఫ్ అలీతో పాటు తొమ్మిది జిల్లాల నాన్‌కేడర్ ఎస్‌పిల బదిలీకి ఇసి ఆదేశాలు జారీ చేసింది. ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖకు ప్రత్యేక కార్యదర్శులను నియమించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది.

రాస్తారోకో చేస్తున్న రైతులు

కరెంటు కోతలపై రైతన్నల కన్నెర్ర...

- కోమటికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి
- వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని అధికారుల హామీ

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

గత నాలుగు రోజులుగా విద్యుత్ కోతలు అధికమవ్వడంతో రైతన్నలు కన్నెర్ర చేశారు. వ్యవసాయ రంగానికి సరఫరా అవుతున్న తొమ్మిది గంటల్లో నాలుగైదు గంటలకు తగ్గించడం, అదీ ఎప్పుడు ఇస్తారో తెలియకపోవడం, విద్యుత్ సరఫరా సమయంలోనూ పలుమార్లు అంతరాయం కలుగుతుండడంతో రైతన్నలు విసిగిపోయారు. దీంతో ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలోని కోమటికుంట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం వారు ముట్టడించారు. కంభం-మార్కాపురం రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులతో పాటు విద్యుత్ అధికారులు డిఇ సియానాయక్, ఎఇ సుబ్బరాయుడు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ డిఇ సి సియానాయక్ మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్లో సాంకేతిక పరికరం దెబ్బతిందని తెలిపారు. దాని కోసం రూ.80 లక్షలకు పైగా వెచ్చించాల్సి ఉందని, దానిపై నివేదిక పంపామని, వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఆ తరువాత వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా కొనసాగిస్తామన్నారు. ఇచ్చే కొద్దిపాటి సమయంలో కోతల్లేకుండా వ్యవసాయానికి సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆందోళన చేసిన వారిలో రైతన్నలు వేల్పుల కాశిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెన్నా అల్లూరిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, కొండారెడ్డి, నారాయణరెడ్డి, ఆదినారాయణ, లక్ష్మిరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, వెంకటరాజు, విశ్వేశ్వరరెడ్డి ఉన్నారు.

షెడ్యూల్ ఏరియా హద్దుల్ని మార్చారా?

ప్రజాశక్తి-అమరావతి

విజయనగరం జిల్లాలోని పలు మండలాల్లో షెడ్యూల్ ఏరియాల హద్దులు మారిపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇష్టం వచ్చినట్లుగా హద్దులను మార్పు చేయడంపై వివరణ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, జియమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పార్వతీపురం, పాచిపెంట, సాలూరు మండలాల్లో షెడ్యూల్ ఏరియాల హద్దులను మార్చేస్తున్నారంటూ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్ టి వెంకట శివరాం పిల్ దాఖలు చేశారు. విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.

ఎసిబి కోర్టులో పిటి వారెంట్లపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ఎపి ఫైబర్ నెట్ కేసులో పిటి వారెంట్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు గురువారానికి వాయిదా వేసింది. సిఐడి తరపున న్యాయవాది వివేకానంద ఈ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు వినిపించారు. కేసు వివరాలు, ఎందరిని అరెస్టు చేశారనే విషయాలను ఎసిబి జడ్జికి వివరించారు. చంద్రబాబును కోర్టుకు తీసుకురావాలని వాదించారు. అలాగే కాల్ డేటా పిటిషన్‌పై తమ వాదనలు వినాలని ఈ సందర్భంగా చంద్రబాబు తరపున న్యాయవాదులు కోర్టును కోరగా.. గురువారం మధ్యాహ్నం వాదనలు వినేందుకు ఎసిబి కోర్టు అంగీకరించి ఆ మేరకు వాయిదా వేసింది. అలాగే చంద్రబాబు తరపున న్యాయవాదులు వేసిన రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో పిటి వారెంట్‌పై ఎసిబి కోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణ గురువారం మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా పడింది.

'స్కిల్' కేసులో బెయిల్ ఇవ్వండి

- హైకోర్టులో చంద్రబాబు పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ మంజూరుకు నిరాకరిస్తూ ఎసిబి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను బుధవారం హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ ముగిసే వరకు కనీసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. రాజకీయ కక్షతో స్కిల్ కేసులో ఇరికించారని, అయినప్పటికీ కేసు దర్యాప్తునకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. విచారణకు సహకరిస్తానని, షరతులు విధిస్తే అమలు చేస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎసిబి కోర్టు కస్టడీకి ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత బెయిల్ కోసం హైకోర్టులో ఇదే తొలికేసని వివరించారు. ఈ పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారణ చేయనుంది.

చలో విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి విశాఖలో బస (క్యాంప్) చేస్తారు. దీనివల్ల ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తక్షణమే చేరవేయడం సాధ్యపడుతుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడం కోసం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంతో పాటు, ఇతర సహాయ సీనియర్ అధికారులకు వసతి సౌకర్యాలను అక్కడ ఏర్పాటు చేయాల్సి వస్తోంది' అని జిఓలో పేర్కొన్నారు.

ఎందుకోసం...?

'ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి వంటివి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. ఆరోగ్యం, విద్య, నీటిపారుదల, రవాణా సౌకర్యాల్లో పెద్దయెత్తున వెనుకబాటు ఉంది. పెద్ద సంఖ్యలో అత్యంత వెనుకబడిన గిరిజనులు ఈ ప్రాంతంలో ఉన్నారు. నాలుగు జిల్లాల్లో వామపక్ష తీవ్రవాద ప్రభావం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది' అని ఉత్తర్వుల్లో ప్రభుత్వం వివరించింది. ఈ ప్రాంతంలోని రెండు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తున్నట్లు జిఓలో పేర్కొన్నారు. చారిత్రకంగా ఉన్న ఈ వెనుకబాటును గుర్తించి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014)లో ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని, ప్రోత్సాహకాలు ఇవ్వాలని పేర్కొన్నారని జిఓలో తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఉత్తరాంధ్ర జిల్లాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిఓలో పేర్కొన్నారు.

అధికారులదే బాధ్యత...

సమీక్షలు, పర్యటనల కోసం వచ్చే వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్‌ఒడిలు, స్పెషల్ ఆఫీసర్లు విశాఖతోపాటు పరిసర ప్రాంతాల్లో వసతిని (ట్రాన్సిట్ అకామిడేషన్)ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మంగళవారమే అంతర్గత ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం తాజా జిఓలోనూ ఆ విషయాన్ని స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, సమీక్షల కోసం అధికారులు తరచూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించాల్సి ఉంటుందని జిఓలో పేర్కొంది.

యాసిడ్ దాడి కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

ప్రజాశక్తి- ఏలూరు

ఈ ఏడాది జూన్ 13న ఏలూరులో జరిగిన యాసిడ్ దాడి కేసులో ముగ్గురికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఈ మేరకు జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరుకు చెందిన ఎడ్ల ఫ్రాన్సినా ప్రయివేటు దంతవైద్య ఆస్పత్రిలో రిసెప్షనిస్టుగా పనిచేసేవారు. ఈ క్రమంలో జూన్ 13వ తేదీ రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ఆమెపై కొందరు వ్యక్తులు యాసిడ్ దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆమె పరిస్థితి విషమించి అదే నెల 21న మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యాసిడ్ దాడికి పాల్పడిన బోడ నాగసతీష్, బెహరా మోహన్, బూడిద ఉషాకిరణ్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ కోర్టు జడ్జి ఎం.సునీల్‌కుమార్... ముద్దాయిలకు జీవిత ఖైదు విధిస్తూ 117 రోజుల్లోనే తీర్పు చెప్పారు.

16 నుంచి 'ఆయుష్మాన్ భారత్' స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆయుష్మాన్ భారత్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డుల నమోదు, పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఈ నెల 16 నుంచి 30 వరకు నమోదు ప్రక్రియ కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఇఒ.. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. కార్డుల పంపిణీ పూర్తి చేసిన అనంతరం ఆయుష్మాన్ గ్రామ పంచాయతీ/ ఆయుష్మాన్ అవార్డును ప్రకటించాలని పేర్కొన్నారు. 2011 ఎస్ఇసిసి డేటా ఆధారంగా 1.94 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉండగా, అందులో ఇప్పటి వరకు 1.31 లక్షల మంది మత్రమే నమోదు చేసుకున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మిగిలిన 63 లక్షల మంది లబ్ధిదారులను డ్రైవ్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

స్టీల్ ప్లాంట్ ప్రజల సంపద

- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రజల సంపదని, దానిని అమ్మే హక్కు కేంద్రానికి లేదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే దీక్షలు బుధవారానికి 972వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్‌ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలతో స్టీల్‌ప్లాంట్ ఏర్పడిన విషయాన్ని గుర్తు చేశారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ కర్మాగారాన్ని మోడీ ప్రభుత్వం తన అనుయాయులకు కట్టబెట్టేందుకు చూస్తోందన్నారు. ఆ ప్రయత్నాలను ఉద్యమాలతో అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను నూటికి నూరు శాతం అమ్మాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రా మెటీరియల్‌ను పూర్తి స్థాయిలో అందించి కర్మాగారాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు గుమ్మడి నరేంద్ర, డి.దేముడు, డి.రమేష్, జి.ఆనంద్, ఎంకెవి.రాజేశ్వరరావు, వర్మ, మోహన్ కుమార్, జివి.రమణారావు, సుబ్రమణ్యం, జి.రమేష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

15న వైద్యం-ప్రజారోగ్యంపై రాష్ట్ర సదస్సు : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజారోగ్యం ప్రజలందరి హక్కుగా ఉండాలని, వైద్య ఆరోగ్య రంగానికి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో నిధులు పెంచాలని తదితర డిమాండ్లతో 'వైద్యం-ప్రజారోగ్యం' అనే అంశంపై ఈ నెల 15న సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి తెలిపారు. గుంటూరులోని సిపిఎం కార్యాలయంలో సదస్సు పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సత్యనారాయణ ప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సును ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తారన్నారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య విధానాలు-ప్రస్తుత పరిస్థితులు' అనే అంశంపై జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యం.గేయానంద్, 'ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యం-ప్రస్తుత పరిస్థితులు' అనే అంశంపై నెల్లూరు పీపుల్స్ పాలీక్లినిక్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు, ఆరోగ్య హక్కు చట్టం-2023పై ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.సాయిప్రసాద్ ప్రసంగిస్తారని తెలిపారు. నెఫ్రాలజీ వైద్యులు గొంది శివరామయ్య, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. వైద్యం, ప్రజారోగ్యాన్ని ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలని జరిగే ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ప్రజారోగ్యవేదిక నాయకులు ఎల్.ఎస్.భారవి, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు బి.లక్ష్మణరావు, ఖాసిం షహీద్, కృష్ణకాంత్, నికల్సన్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కళలతో విజ్ఞానం

- ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కళారూపాలు, పుస్తకాల ద్వారా మహిళల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో బుధవారం ప్రారంభ సభ జరిగింది. వీరలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతీ, సంప్రదాయాలను తెలుసుకుని వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. చలం, కాళిదాసు, గురజాడ వంటి మహనీయుల రచనలు, కళారూపాల ద్వారా ఎంతో మందిని చైతన్యం చేశారని గుర్తు చేశారు. కళల ద్వారానే విజ్ఞానం పెరుగుతుందన్నారు. మహిళల్లో చైతన్యం తీసుకురావడంతోపాటు వారిలో సృజనాత్మకతను బయటకు తీసేందుకు కృషి చేస్తున్న నిర్వహణ కమిటీని ఆమె అభినందించారు. దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.స్వరూపారాణి మాట్లాడుతూ దసరా సందర్భంగా రెండు రోజులపాట తాము నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు అన్ని వర్గాల వారి వద్ద నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు పి.జ్యోత్స్న, రచయిత్రి వేమూరి సత్యవతి, కె.ఉషారాణి, ఎంబివికె శిక్షణా కేంద్రం మహిళా విభాగం బాధ్యులు పి.విజయ పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు, పంజాబీ డ్యాన్స్‌తోపాటు నవదుర్గలు పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఆకట్టుకుంది. ఉత్సవాల్లో పాల్గొన్న వారికి సెర్ప్ సిఇఒ ఎండి ఇంతియాజ్ సర్టిఫికెట్లు, జ్ఞాపికలు ప్రదానం చేశారు.

తృణ ధాన్యాల కొనుగోలుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం ద్వారా ఇప్పటికే చాలా మంది లబ్ధి పొందుతున్నారని, మరింత ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. వ్యవసాయమే కాకుండా అనుబంధ రంగాల్లో మహిళలకు స్వయం ఉపాధి మార్గాలు చూపాలన్నారు. పశు గ్రాసం కొరత లేకుండా చూసుకోవాలని, ప్రతి ఆర్‌బికెను యూనిట్‌గా తీసుకుని టిఎంఆర్ ఇచ్చేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కాకాణి గోవర్ధనరెడ్డి, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, సీదిరి అప్పలరాజు, ఎపి అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది, ఉద్యానవనశాఖ కమిషనరు ఎస్ఎస్ శ్రీధర్, ఎపి విత్తనాభివృద్ధి సంస్థ విసి అండ్ ఎండి జి శేఖర్‌బాబు, పౌరసరఫరాలశాఖ కమిషనరు హెచ్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం కౌలు రైతులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని పార్టీలూ కౌలు రైతుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.

మరో ముఖ్యవక్త, రైతు స్వరాజ్య వేదిక జాతీయ నాయకులు విస్సా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో కౌలు రైతులకు రుణాలు అందని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తమ సర్వేలో తేలిందన్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందని పరిస్థితుల్లో అప్పుల పాలవుతున్న సందర్భాలను గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,200 మంది రైతులను సర్వే చేయగా వీరిలో 366 మందికి (8.8 శాతం) మాత్రమే గుర్తింపు కార్డులు అందాయన్నారు. మూడు శాతం మందికి మాత్రమే రైతు భరోసా అందుతోందని వివరించారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా స్పందించలేదన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో చర్చకు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలో, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మాల్యాద్రి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా నాయకులు కె.కృష్ణవేణి, సిపిఎం నాయకులు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఇఒగా కెఎస్ రామారావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- వన్‌టౌన్

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధిలో నూతన కార్యదర్శిగా కెస్ రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ దుర్గగుడి ఇఒగా పనిచేసిన భ్రమరాంబను దేవాదాయశాఖ కమిషనరేట్‌లోని ఎస్టేట్ విభాగం జాయింట్ కమిషనర్‌గా ప్రభుత్వం బదిలీ చేసి ఆమె స్థానంలో శ్రీకాకుళం ఆర్‌డిఒ కెఎస్ రామారావుని నియమించిన విషయం తెలిసిందే. అనంతర ఇఒ రామరావు ఆలయ మర్యాదలతో భ్రమరాంబకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సమన్వయంతో దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.



గన్నవరం విమానాశ్రయంలో జ్యోతి సురేఖకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

జ్యోతి సురేఖ, కోనేరు హంపిలకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం (ఎన్‌టిఆర్ జిల్లా)

ఈ నెల 1 నుండి 7వ తేదీ వరకు చైనాలోని హాంగ్జౌలో జరిగిన 19వ ఏషియన్ గేమ్స్‌లో విలువిద్యలో బంగారు పతకం సాధించిన వెన్నం జ్యోతి సురేఖ, చెస్‌లో వెండి పతకాలు సాధించిన కోనేరు హంపి బుధవారం ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వారికి డప్పు వాయిద్యాలతో క్రీడా సంఘాలు ఘనంగా స్వాగతం పలికాయి. ఆర్చరీ (విలువిద్య) పోటీల్లో మొట్టమొదటిసారిగా ఒకేసారి వరుసగా మూడు గోల్డ్ మెడల్స్ సాధించడం చాలా సంతోషంగా ఉందని జ్యోతి సురేఖ తెలిపారు. చెస్ మహిళల కేటగిరీలో వెండి పతకం సాధించడం ఇదే మొదటిసారని కోనేరు హంపి పేర్కొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- గ్రూపు ఇన్సూరెన్స్, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి
- సర్క్యులర్ 64ను రద్దు చేయాలి
- ముగిసిన 36 గంటల యానిమేటర్ల నిరసన దీక్షలు

అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించిన యానిమేటర్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, డ్వాక్రా సంఘాల మెర్జింగ్ ఆపాలని, కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని డిమాండ్ చేస్తూ వెలుగు విఒఎలు (యానిమేటర్లు) చేపట్టిన 36 గంటల నిరసన దీక్షలు విజయవంతంగా ముగిశాయి. రెండోరోజైన బుధవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ వద్ద వంటావార్పు చేపట్టి, నిరసన చేపట్టారు. యానిమేటర్లను పశ్చిమగోదావరి, అన్నమయ్య, శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద పోలీసులు అడ్డగించారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ వద్దే మంగళవారం రాత్రి యానిమేటర్లు బస చేశారు. బుధవారం స్థానిక తిరుమల విద్యాసంస్థలు వద్ద నుంచి యానిమేటర్లు ర్యాలీగా కలెక్టరేట్‌కు బయల్దేరారు. పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టగా.. తమ సమస్యలను జిల్లా అధికారులకు విన్నవించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కలెక్టరేట్ ప్రాంగణం వరకు పోలీసు పహారా మధ్య ర్యాలీ కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ ఎదురుగా బైఠాయించారు. డిఆర్‌డిఎ పిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ.. విఒఎలను, ఆర్‌పిలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిసిలు, ఎపిఎంలకు చెప్పామన్నారు. మండల, గ్రామ సమాఖ్యలతో మాట్లాడి గుర్తింపు కార్డులు, యూనిఫారం ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్.రూపాదేవి, జిల్లా గౌరవాధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడారు. యానిమేటర్ల బతుకులు దినదినగండంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర పని ఒత్తిడితో పలువురు అనారోగాల బారిన పడుతున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి, సిఐటియు, ఐద్వా, టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరేట్ వద్ద బైఠాయించారు. తొలుత వీరు ఐటిడిఎ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. చింతూరు, రంపచోడవరం ఐటిడిఎల ఎదుట ధర్నాలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి వెలుగు విఒఎ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఒఎల, ఆర్‌పిల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. రెండోరోజు ధర్నాలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పాల్గొని మద్దతు ప్రకటించారు. విఒఎల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, మిగిలిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామని డిఆర్‌డిఎ పిడి హామీ ఇచ్చారు. శ్రీకాకుళం కలెక్టరేట్ ముట్టడి చేపట్టేందుకు ప్రయత్నించిన సిఐటియు నాయకులు, విఒఎలను పోలీసులు అడ్డుకున్నారు. సుమారు 250 మంది నాయకులను అరెస్టు చేసి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనాలు చేశారు. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు యానిమేట్లర్లు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం యానిమేటర్లు, సిఐటియు నాయకులు డిఆర్‌ఒ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. బాపట్ల, గుంటూరు, తూర్పుగోదావరి, ఒంగోలు, తిరుపతి, కర్నూలు ధర్నా చౌక్, నంద్యాల కలెక్టరేట్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బాపట్లలో ర్యాలీ నిర్వహించి.. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు.

యూనిఫారం పోస్టులకూ ఆ నిబంధన పొడిగింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల్లో యూనిఫారం పోస్టులకు నియామకాల పరిమితిని 42 ఏళ్లకు కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం నాన్ యూనిఫారం పోస్టులకు ఇదే వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, అదేరోజు యూనిఫారం పోస్టులకూ 42 ఏళ్ల పరిమితిని వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం విశేషం. ఈ పరిమితి ఉత్తర్వులు 2023లోనే ముగిసిపోగా, తాజాగా 2024 వరకు కొనసాగిస్తూ కొత్త ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రధానంగా పోలీస్, అటవీ, ఎక్సైజ్ వంటి శాఖలకు ఈ పొడిగింపు వర్తించనుంది.

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY

Rc.B(L.A)101/2022
రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, నెల్లూరు
తేదీ : 27.09.2023

బహిరంగ ప్రకటన

NH-67 క్రింద బద్వేల్ - నెల్లూరు నుండి నాలుగు లేనింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూమి సేకరణ యొక్క నష్టపరిహార చెల్లింపు మరియు స్వాధీనపరచుట కొరకు భూమి యజమానులు / అందునకు భూమిని కొనుగోలు చేయబడింది

క్రింది వార్తాపత్రికలలో ప్రచురించబడిన పబ్లిక్ నోటీసుకు సంబంధించి భూయజమానులందరి / ఆసక్తిగల వ్యక్తుల యొక్క దయతో కూడిన శ్రద్ధను ఆహ్వానిస్తున్నాము.

- అవార్డు ప్రకటన.
- వారిని నష్టపరిహారం 60 దినములు లోగా పొందవలసినదిగా కోరటమైనది. మరియు
- సంబంధిత భూమిని క్రింది సంతకందారునికి స్వాధీనంపరచవలసినదిగా భూమి యజమానులకు అభ్యర్థన

క్ర. సం.	ప్రాజెక్ట్ పేరు	కాలా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	వార్తాపత్రికల పేర్లు ప్రచురించబడింది	వార్తాపత్రిక తేదీ
1	బద్వేల్ - నెల్లూరు ప్రాజెక్ట్ ప్యాకేజీ-II	రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, నెల్లూరు	పొదలకూరు	పార్లపల్లి	1. ప్రజాశక్తి తెలుగు వార్తాపత్రిక	02.06.2023
				బిరదవోలు		
				మొగళ్లూరు		
				ఆర్.వై.పాలెం	2. హన్స్ ఇండియా ఆంగ్ల వార్తాపత్రిక	02.06.2023
				కనుపర్తి		

నిర్ణీత కాలం 60 దినములు 02.08.2023 న ముగిసినది.

తమ బ్యాంకు ఖాతా వివరములు దాఖలు చేసిన భూమి యజమానులు అందరకు సంబంధిత నష్టపరిహార మొత్తం జమ చేయబడినది. ఇంకను, ఈ కాలమందు సంప్రదించిన వారికి చెక్కు చెల్లింపులు కూడ చేయటమైనది. ఈ చెల్లింపుకు సంబంధించి నష్టపరిహార మొత్తము పొందవలసిన మిగిలిన భూమి యజమానులు ఈ కార్యాలయంను సంప్రదించి బహిరంగ ప్రకటన తేది: 22.05.2023 నందు సూచించిన మొత్తమును పొందవలసినదిగా సూచించటమైనది.

తదనుగుణంగా, భూమి యజమానులు/ ఆసక్తికల వ్యక్తులు సంబంధిత సేకరణ భూమి క్రింది సంతకం దారునికి వెంటనే స్వాధీనపరచవలసినదిగా సూచించటమైనది, అట్లుచేయనిచో 1956 జాతీయ రహదారుల చట్టం విభాగం (2) ననుసరించి సదరు భూమిని పోలీసులు సహాయంతో స్వాధీనత చేపట్టబడుతుంది.

సం/-
కాలా & రెవెన్యూ డివిజనల్ అధికారి,
నెల్లూరు

BUILDING A NATION, NOT JUST ROADS

మద్యం మానుకోవాలన్నందుకు తండ్రి హత్య

ప్రజాశక్తి - వినుకొండ (పల్నాడు జిల్లా)

మద్యం, ఇతర దుర్వ్యసనాలు మానుకోవాలని మందలించిన తండ్రిని కుమారుడు రోకలిబండతో కొట్టి హత్య చేశాడో కొడుకు. ఈ సంఘటన పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారామపురం గ్రామానికి చెందిన ఎం.హరిసింగ్ నాయక్ (60), హోనిబాయ్ దంపతులకు నలుగురు సంతానం. వారిలో రెండవ కుమారుడైన సత్తా నాయక్ కొంతకాలంగా వినుకొండ పట్టణంలో ఆటో నడుపుకుంటూ అక్కడే నివాసముంటున్నాడు. మద్యానికి బానిసవ్వడంతో తరచూ తల్లిదండ్రుల వద్దకొచ్చి గొడవపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి సీతారామపురానికి వెళ్లాడు. మద్యం తాగివచ్చిన కుమారుడిని తండ్రి వారించాడు. వ్యసనాలు మానుకోవాలని గట్టిగా చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం తలె త్తడంతో స్థానికులు సర్దిచెప్పారు. బుధవారం ఉదయమూ ఇదే విషయమై హరిసింగ్ నాయక్ కుమారుడిని మందలిస్తుండగా విచక్షణ కోల్పోయాడు. ఇంట్లో ఉన్న రోకలిబండ తీసుకుని తండ్రి తలపై బలంగా కొట్టాడు. తీవ్ర గాయాలపాలైన హరిసింగ్ నాయక్ రక్తపు మడుగులో కుప్పకూలాడు. స్థానికులు 108 వాహనంలో వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73158440	ఎం గంగాధర్ రావు	02-08-21	110000	0050-విశాఖపట్నం	20-10-2023 3.30 PM
2	74301349	చల్లా శివ	20-06-23	79000	0189-గుంటూరు	20-10-2023 3.30 PM
3	73486186	గిరిబాబు తుపాకుల	18-04-22	756000	0214-తిరుపతి	24-10-2023 3.30 PM
4	73143171	ప్రేమ్‌కుమార్ రాజు ముప్పాల	26-07-21	148000	0473-నెల్లూరు	24-10-2023 3.30 PM
5	73205161	రుక్మిణి కోడూరి	31-08-21	73000	0473-నెల్లూరు	24-10-2023 3.30 PM
6	73789452	రాజశేఖర రెడ్డి కె	03-11-22	261000	0704-కడప	21-10-2023 3.30 PM
7	74086480	షేక్ జావీద్ అహమ్మద్	28-03-23	292000	0704-కడప	21-10-2023 3.30 PM
8	73499051	లోకేంద్ర కిషోర్ గుండా	27-04-22	83000	0705-అనంతపూర్	20-10-2023 3.30 PM
9	73357567	ఈడిగ శంకర్ గౌడ్	22-12-21	146000	0742-కర్నూలు	20-10-2023 3.30 PM
10	73449346	ఈడిగ శంకర్ గౌడ్	14-03-22	66000	0742-కర్నూలు	20-10-2023 3.30 PM
11	74092772	దుర్గారెడ్డి పరపతి	31-03-23	150000	1012-శ్రీకాకుళం	21-10-2023 3.30 PM
12	74305045	శరత్‌కుమార్ గన్నవరపు	21-06-23	38900	1012-శ్రీకాకుళం	21-10-2023 3.30 PM
13	73547370	దాసమనేని రాఘవ్ నాయుడు	31-05-22	211000	1013-ప్రొద్దుటూరు	24-10-2023 3.30 PM
14	73908063	ముల్లా మహమ్మద్ రఫీ	03-01-23	98000	1013-ప్రొద్దుటూరు	24-10-2023 3.30 PM
15	74277183	ముల్లా మహమ్మద్ రఫీ	14-06-23	85000	1013-ప్రొద్దుటూరు	24-10-2023 3.30 PM
16	73191833	అబ్దుల్ గఫార్ యెడవల్లి	21-08-21	151000	1013-ప్రొద్దుటూరు	24-10-2023 3.30 PM
17	73863922	గొట్టిముక్కల శివప్రసాద్ చౌదరి	12-12-22	259000	1023-ఒంగోలు	20-10-2023 3.30 PM
18	74155433	సరగడమ్ సతీష్	29-04-23	45700	1032-అనకాపల్లి	24-10-2023 3.30 PM
19	74098121	బి మహేష్	04-04-23	54000	1622-తాడిపత్రి	25-10-2023 3.30 PM
20	73638673	గాజుల సార్దం హుస్సేన్	02-08-22	115000	1938-ఆళ్ళగడ్డ	24-10-2023 3.30 PM
21	73655826	ఎం మోహన్‌బాబు	12-08-22	104000	2025-రాయదుర్గం	25-10-2023 3.30 PM
22	73668314	ఎం మోహన్‌బాబు	22-08-22	109000	2025-రాయదుర్గం	25-10-2023 3.30 PM
23	73027427	ప్రసాద్ యమనూరి	03-05-21	86200	2259-మాచెర్ల	24-10-2023 3.30 PM
24	73601778	రామావతు రామసింగ్ నాయక్	06-07-22	86000	2259-మాచెర్ల	24-10-2023 3.30 PM
25	73643437	బత్తుల మల్లికార్జున	04-08-22	86700	2259-మాచెర్ల	24-10-2023 3.30 PM
26	73202032	అబ్దుల్ రహిమాన్ షేక్	27-08-21	264000	2381-మార్కాపూర్	24-10-2023 3.30 PM
27	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	20-10-2023 3.30 PM
28	73558824	గుండ్రెడ్డి రామకోటేశ్వర రావు	07-06-22	1360000	2392-చీరాల	20-10-2023 3.30 PM
29	73084417	కిలారి విక్రమ్	18-06-21	46000	2397-సత్తెనపల్లి	21-10-2023 3.30 PM
30	73258820	తుపాకుల నాగేశ్వరరావు	01-10-21	40000	2397-సత్తెనపల్లి	21-10-2023 3.30 PM
31	73588663	జూటూరి నాగ లక్ష్మి	27-06-22	40000	2413-కృష్ణానగర్-విజయవాడ	20-10-2023 3.30 PM
32	73164092	గోనుగుంట్ల సురేష్	05-08-21	50000	2437-చిలకలూరిపేట	25-10-2023 3.30 PM
33	74155060	షేక్ అయాషా	29-04-23	24400	2477-తెనాలి	25-10-2023 3.30 PM
34	74381757	దైవాల తిరుపతి వెంకటేశ్వర్లు	19-07-23	90270	2642-బాపట్ల	24-10-2023 3.30 PM
35	73500913	బత్తుల కృష్ణ కమల్	28-04-22	125000	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-10-2023 3.30 PM
36	73574140	దిరసం శివయ్య	17-06-22	78400	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-10-2023 3.30 PM
37	73602566	సానికొమ్ము తిరుపతి రెడ్డి	06-07-22	103600	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-10-2023 3.30 PM
38	73801692	కోటిపల్లి మణి	10-11-22	190000	2948-నర్సీపట్నం	24-10-2023 3.30 PM
39	74395357	చిటోజు మహాలక్ష్మి	24-07-23	101000	3034-జంగారెడ్డిగూడెం	24-10-2023 3.30 PM
40	73054625	అంబటి తిరుపతి రెడ్డి	28-05-21	58700	3050-పొదిలి	25-10-2023 3.30 PM
41	74345347	ఉప్పుటూరి శ్రీనాథ్	06-07-23	96700	3297-అద్దంకి	25-10-2023 3.30 PM
42	74056545	ఎస్ విజయ భాస్కర్	15-03-23	26700	3347-పలమనేరు	21-10-2023 3.30 PM
43	74283819	సి జీవగన్	14-06-23	182000	3955-తడ	21-10-2023 3.30 PM
44	73928164	తాటిచెర్ల అనూహ్య	11-01-23	74900	4246-రామ్ నగర్ అనంతపురం	20-10-2023 3.30 PM
45	74017902	బోయపాటి అవినాష్	24-02-23	915000	4246-రామ్ నగర్ అనంతపురం	20-10-2023 3.30 PM
46	74281846	షేక్ అబ్దుల్ రహిమాన్	13-06-23	93000	4312-విఐపి రోడ్, ఒంగోలు	20-10-2023 3.30 PM
47	73579516	గోదుల శేఖర్	21-06-22	92000	4494-ధోన్	21-10-2023 3.30 PM
48	455862968	ఈతకొట్టు నవీన్ కుమార్	01-12-22	47220	4802-స్టోన్‌హౌస్‌పేట్ నెల్లూరు	20-10-2023 3.30 PM
49	74246779	పిల్లా సత్తిబాబు	01-06-23	30200	5138-గజపతినగరం	20-10-2023 3.30 PM
50	73940372	దిమ్మిలి వీరేష్	19-01-23	131200	5140-అన్నవరం దేవస్థానం	24-10-2023 3.30 PM
51	73710367	జి రంగారెడ్డి	16-09-22	270000	6895-ఆత్మకూర్-కర్నూలు	24-10-2023 3.30 PM
52	74042074	సనపతి సురేష్	07-03-23	73500	7051-చీపురుపల్లి	21-10-2023 3.30 PM
53	73667519	మరిదు నాగ రాజు	20-08-22	113000	7762-గొల్లగూడెం-తాడేపల్లిగూడెం	21-10-2023 3.30 PM
54	74323093	కల్ల ఈశ్వరుడు	29-06-23	45600	8155-జగ్గంపేట	20-10-2023 3.30 PM
55	73640629	షేక్ కరీముల్లా	03-08-22	15900	9181-నందిగామ	21-10-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-10-2023

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సమస్యలపై నిరసనాగ్రహం

- అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి
- సిపిఎం నాయకుల అరెస్టు, విడుదల

కార్పొరేషన్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్తున్న నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - అనంతపురం కార్పొరేషన్

చెత్త, ఇంటి పన్ను తగ్గించాలని, టిడ్కో ఇళ్లను పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన ప్రజలు ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నగరపాలక కౌన్సిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. సిపిఎం నగర నాయకులు ప్రకాష్, వలీ, వెంకటనారాయణ, మసూద్, ముస్కిన్, రాజు, బాలకృష్ణ తదితరులను అరెస్టు చేసి వివిధ స్టేషన్లకు తరలించారు. అంతకు ముందే సిపిఎం ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డిని ఇంటి వద్దనే అరెస్టు చేసి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. నగరపాలక కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం నాయకులను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించడంలో నగర పాలకవర్గం విఫలం అయ్యిందని విమర్శించారు. వీధి కుక్కలు, పందులను వెంటనే నగరం నుంచి దూరంగా తరలించాలని, సెంట్రల్ పార్కును కాపాడి సుందరీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసిన తమను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

చంద్రబాబు అరెస్టుకు ఆధారాలు ఉన్నాయి

- కక్ష సాధింపు లేదు : మంత్రి అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబునాయుడు అరెస్టు వెనుక ఎటువంటి కక్షసాధింపు చర్యలూ లేవని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు తాము చేసినవి కావని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్ధారించి కేసులు నమోదు చేశాయన్నారు. వీటి ఆధారంగానే సిఐడి, ఎసిబి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి అన్ని ఆధారాలతో చంద్రబాబును అరెస్టు చేశారని తెలిపారు. ఆదాయపు పన్ను రూ.120 కోట్ల ఎగువేతపై ఆ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 2018లోనే పూణెలోని జిఎస్‌టి సంస్థ కేసు నమోదు చేసిందన్నారు. చంద్రబాబు వద్ద పనిచేసే ఉద్యోగుల ఖాతాల్లోకి సొమ్ము వెళ్లిందని దర్యాప్తు సంస్థ నిర్ధారించుకున్న తరువాతనే ఆయనను అరెస్టు జరిగిందని చెప్పారు. చంద్రబాబును అరెస్టు చేయడం వల్ల టిడిపికి సానుభూతి వస్తుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని.. అవినీతికి పాల్పడిన వ్యక్తికి సానుభూతి వచ్చే అవకాశమే లేదన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత టిడిపి మరింత బలహీనపడిందని, నారా లోకేష్ వల్ల టిడిపి మలమలమాడిపోవడం ఖాయమని పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY

Rc.B(L.A)101/2022
రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, నెల్లూరు
తేదీ : 05.10.2023

బహిరంగ ప్రకటన

NH-67 క్రింద బద్వేల్ - నెల్లూరు నుండి నాలుగు లేనింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూమి సేకరణ యొక్క నష్టపరిహార చెల్లింపు మరియు స్వాధీనపరచుట కొరకు భూమి యజమానులు / అందునకు భూమిని కొనుగోలు చేయబడింది

క్రింది వార్తాపత్రికలలో ప్రచురించబడిన పబ్లిక్ నోటీసుకు సంబంధించి భూయజమానులందరి / ఆసక్తిగల వ్యక్తుల యొక్క దయతో కూడిన శ్రద్ధను ఆహ్వానిస్తున్నాము.

- అవార్డు ప్రకటన.
- వారిని నష్టపరిహారం 60 దినములు లోగా పొందవలసినదిగా కోరటమైనది. మరియు
- సంబంధిత భూమిని క్రింది సంతకందారునికి స్వాధీనంపరచవలసినదిగా భూమి యజమానులకు అభ్యర్థన

క్ర. సం.	ప్రాజెక్ట్ పేరు	కాలా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	వార్తాపత్రికల పేర్లు ప్రచురించబడింది	వార్తాపత్రిక తేదీ
1	బద్వేల్ - నెల్లూరు ప్రాజెక్ట్ ప్యాకేజీ-II	రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, నెల్లూరు	పొదలకూరు	పొదలకూరు	1. ప్రజాశక్తి వార్తాపత్రిక	01.08.2023
				గురువిందపూడి		
2			మనుబోలు	వడ్లపూడి	2. హన్స్ ఇండియా వార్తాపత్రిక	01.08.2023

నిర్ణీత కాలం 60 దినములు 01.10.2023 న ముగిసినది.

తమ బ్యాంకు ఖాతా వివరములు దాఖలు చేసిన భూమి యజమానులు అందరకు సంబంధిత నష్టపరిహార మొత్తం జమ చేయబడినది. ఇంకను, ఈ కాలమందు సంప్రదించిన వారికి చెక్కు చెల్లింపులు కూడ చేయటమైనది. ఈ చెల్లింపుకు సంబంధించి నష్టపరిహార మొత్తము పొందవలసిన మిగిలిన భూమి యజమానులు ఈ కార్యాలయంను సంప్రదించి బహిరంగ ప్రకటన తేది: 05.07.2023 నందు సూచించిన మొత్తమును పొందవలసినదిగా సూచించటమైనది.

తదనుగుణంగా, భూమి యజమానులు/ ఆసక్తికల వ్యక్తులు సంబంధిత సేకరణ భూమి క్రింది సంతకం దారునికి వెంటనే స్వాధీనపరచవలసినదిగా సూచించటమైనది, అట్లుచేయనిచో 1956 జాతీయ రహదారుల చట్టం విభాగం (2) ననుసరించి సదరు భూమిని పోలీసులు సహాయంతో స్వాధీనత చేపట్టబడుతుంది.

సం/-
కాలా & రెవెన్యూ డివిజనల్ అధికారి,
నెల్లూరు

BUILDING A NATION, NOT JUST ROADS

టోఫెల్ ఒప్పందంపై విచారణ

- నాదెండ్ల మనోహర్ డిమాండ్

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్ర ప్రభుత్వం టోఫెల్ శిక్షణ పేరిట ఏటా రూ.1052 కోట్లు లూటీ చేసేందుకు సిద్ధమైందని, ఇటిఎస్ సంస్థతో హడావుడి ఒప్పందం వెనుక ఆంతర్యమేమిటని, ఎవరి ప్రయోజనం కోసమని జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు టోఫెల్‌ను బలవంతంగా రుద్దేందుకు చేస్తోన్న ప్రయత్నంపై తెనాలిలోని జనసేన కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యకు ఉపకరించే టోఫెల్‌తో పాఠశాల స్థాయి విద్యార్థులకు ఏ మాత్రమూ ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు 1.81 లక్షల మంది ఉంటే, వారిలో ఆంగ్ల ఉపాధ్యాయులు కేవలం 1200 మంది మాత్రమేనని, టోఫెల్ సిలబస్ బోధన ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

22 మందితో బిజెపి మైనార్టీ మోర్చా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయవాడకు చెందిన సయ్యద్ బాషాతోపాటు ఆరుగురు ఉపాధ్యక్షులు, ఏడుగురు కార్యదర్శులు, 22 మంది మోర్చా సభ్యులు, నలుగురు ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు.

ధనార్జన క్షేత్రంగా టిటిడిని మార్చేస్తున్నారు : యామినీ శర్మ

టిటిడిని ధార్మిక ధనార్జన క్షేత్రంగా పాలకమండలి మారుస్తోందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ ఆరోపించారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా పునరావాస కేంద్రంగా చైర్మన్, పాలకమండలికి టిటిడి మారిందన్నారు. మద్యం అవినీతిపైన సిబిఐ దర్యాప్తుకు సిఎం జగన్ సిద్ధమా? అని బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

సంపాదకీయం

బిజెపికి చెంపపెట్టు

కార్గిల్ లోని 'లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్' (ఎల్ఎహెచ్‌డిసి-కె)కు జరిగిన ఎన్నికల ఫలితాలు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివి. 2019 ఆగస్టు 5న ఒక్క కలంపోటుతో 370వ అధికరణాన్ని, ఆర్టికల్ 36ఎ ను రద్దు చేసి, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని ముక్కలు చేసిన తరువాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలు కావడంతో ఈ తీర్పునకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. 26 స్థానాల హిల్ డెవలప్ మెంట్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల్లో కేవలం 2 స్థానాలు మాత్రమే బిజెపికి దక్కాయి. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి (ఇండియా ఫోరమ్) ఏకంగా 22 సీట్లను కైవసం చేసుకుంది. దీనిని బట్టే బిజెపి పై ప్రజానీకంలో ఏ స్థాయిలో వ్యతిరేకత నెలకొందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ కాన్ఫరెన్స్ 12 స్థానాల్లో గెలుపొందగా, కాంగ్రెస్ 10 సీట్లలో విజయం సాధించింది. ఈ రెండు పార్టీలు పరస్పరం తలపడ్డ ఒక స్థానంలో నామమాత్రపు ఆధిక్యతతో బిజెపి గెలుపొందింది. అంటే, సొంత బలంతో ఆ పార్టీ గెలుపొందింది ఒక్క స్థానంలోనే! మరో రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. గతంలో ఈ హిల్ కౌన్సిల్ ఎన్నికలు పూర్తిగా స్థానికాంశాలకే పరిమితమయ్యేవి. స్థానిక ప్రజానీకం కూడా పెద్దగా ఆసక్తి చూపించేవారు కాదు. కానీ, ఈ సారి భిన్నం. మోడీ ప్రభుత్వపు ఏకపక్ష విధానాలతో విసిగిన ప్రజానీకం సత్తా చూపించడానికి నిర్ణయించుకున్నారు. బతకడం కోసం పొట్ట చేత పట్టుకుని వివిధ ప్రాంతాలకు వెళ్లినవారు, ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న యువజనులు ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ఓటువేయడానికి తమ సొంత గ్రామాలకు భారీగా తరలివచ్చారు. ఫలితంగా ఓటింగ్ శాతం 77.61కి చేరింది. బిజెపి పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి ఈ ఓటింగ్ శాతం నిదర్శనం.

ఈ ఫలితాలతో 2019 ఆగస్టు 5నాటి జమ్మూకాశ్మీర్ విభజనకు ప్రజామోదం లేదని స్పష్టమైపోయింది. దానితో పాటు ఈ నాలుగేళ్లలో లడఖ్‌తో సహా జమ్మూకాశ్మీర్‌ను తాము నిజమైన భూతల స్వర్గంగా మారుస్తున్నట్లు బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రచారం చేసుకుంది. అక్కడి ప్రజలకు నిజమైన అభివృద్ధిని రుచిచూపిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెప్పుకున్నారు. ప్రజల మద్దతు తమకే ఉందంటూ ప్రచారం చేసుకున్నారు. తిమ్మిని బమ్మిని చేసే ఈ ప్రచార ఆర్భాటపు డొల్లతనాన్ని తాజా ఎన్నికల ఫలితాలు బట్టబయలు చేశాయి. బిజెపిని ఘోరంగా ఓడించడం ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్నదేమిటో కార్గిల్-లడఖ్ ప్రజానీకం దేశ ప్రజానీకానికి స్పష్టం చేశారు. బిజెపి ప్రచారం చేసుకున్న దానికి భిన్నంగా స్థానికులకు కనీస హక్కులు కూడా మృగ్యమైనాయి. ఒకవైపు ఉపాధి లేక యువత పెద్దసంఖ్యలో వలసబాట పడుతుంటే, మరోవైపు ఆ ప్రాంతంలో కొత్తగా అడుగుపెట్టిన కార్పొరేట్ సంస్థలు భూమిని కబళించనారంభించాయి. టూరిజం, ఖనిజాల వెలికితీత పేరుతో ఈ ప్రక్రియ సాగుతోంది. దీంతో భూ యాజమాన్య హక్కు కోసం స్థానికులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గిరిజనులు అత్యధికంగా నివసించే ఈ ప్రాంతంలో ఆరవ షెడ్యూల్‌ను స్థానికంగా అమలు చేయాలన్న డిమాండ్‌నూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోగా, నిరసనల పట్ల కఠినంగా వ్యవహరించింది. బ్యూరోక్రాట్ల కేంద్రంగా పాలన సాగుతుండడం, ప్రజల అభిప్రాయాలను ఏమాత్రం పట్టించుకోకపోవడమూ సహజంగానే స్థానికుల్లో నెలకొన్న వ్యతిరేకత ఎన్నికల ఫలితాల్లో ప్రతిఫలించింది.

ఈ ఫలితాలు ప్రతిపక్ష శిబిరంలో ఉత్సాహాన్ని నింపగా, బిజెపిని ఆత్మరక్షణలో పడేశాయి. కొద్దిరోజుల క్రితం వరకు గెలుపు తమదేనంటూ ఆర్భాటంగా తిరిగిన బిజెపి నాయకులు ప్రస్తుతం ముఖం చాటేశారు. మరోవైపు లడఖ్ గెలుపు ఇచ్చిన స్ఫూర్తితో జమ్మూ, కాశ్మీర్‌లోనూ తక్షణం ఎన్నికలు జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అక్కడ తక్షణ ఎన్నికల నిర్వహణకు మోడీ సర్కారు సిద్ధపడటం అనుమానమే! ఇప్పటికే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. దేశ వ్యాప్తంగా సాధారణ ఎన్నికలకూ రంగం సిద్ధమౌతోంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా పోటీ చేసిన దాదాపు అన్ని స్థానాల్లోనూ ప్రతిపక్ష అభ్యర్థులకు పట్టం కట్టడం ద్వారా లడఖ్ ప్రజానీకం ఇచ్చిన సందేశ సారాంశం సుస్పష్టం!

మహనీయుల మాట

ఒక దేశం అనేకానేక కుటుంబాల సమాహారం. ఇంట్లో న్యాయం, సమానత్వం సాధించకుండా అవి ప్రజా జీవితంలో మాత్రం వుండాలని ఆశించలేము. ఇంట్లో అణచివేతకు పాల్పడే పురుషుడు వీధిలోకో, చట్టసభల్లోకో, న్యాయస్థానాల్లోకో వచ్చేసరికి హఠాత్తుగా మారిపోయి సాధువు కాలేడు.

- సుబ్రమణ్య భారతి,
కవి, రచయిత.

'న్యూస్ క్లిక్'పై యథేచ్ఛగా దాడి!

విమర్శ

'న్యూస్ క్లిక్'పై దాడి, ఆ సంస్థ వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థ, మానవ వనరుల విభాగాధిపతి అమిత్ చక్రవర్తిలను అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం-యుఎపిఎ నిబంధనల కింద అరెస్టు చేయడం చూస్తుంటే మోడీ ప్రభుత్వాన్ని, ఆ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించే ఆ న్యూస్ పోర్టల్‌ను అణచివేసేందుకు చేసిన దారుణమైన ప్రయత్నంగా వుంది.

'న్యూస్ క్లిక్'పై చేపట్టిన ఈ అనూహ్యమైన చర్య మొత్తంగా స్వతంత్ర మీడియాకు చేసిన హెచ్చరికగా వుంది. అవసరమనుకుంటే స్వతంత్ర మీడియా గొంతు నొక్కివేయడానికి మోడీ ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందనే సంకేతాలు పంపుతోంది. 'న్యూస్ క్లిక్'కు చెందిన 46 మంది జర్నలిస్టులు, సిబ్బంది, పార్ట్‌టైమ్ ఉద్యోగుల నివాసాలపై దాడులు జరిపి...పుర్కాయస్థ, చక్రవర్తిలను అరెస్టు చేశారు. వీరందరి ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని పదే పదే ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ కార్యాలయంలో ప్రశ్నిస్తున్నారు.

వీరికి సంధిస్తున్న ప్రశ్నావళి తీరు చూస్తుంటే, ఢిల్లీ పోలీసుల ఉద్దేశ్యాలు, వాటి వెనుక గల కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆలోచనలు అర్థమవుతున్నాయి. సిఎఎ వ్యతిరేక ఆందోళనలు, ఈశాన్య ఢిల్లీ అల్లర్లు, మతోన్మాద హింసాకాండకు సంబంధించిన వార్తలు, 2020-21లో రైతుల ఆందోళన కవరేజీలో పాల్గొన్నారా అంటూ జర్నలిస్టులను ప్రశ్నిస్తున్నారు. ఈ అంశాల గురించి రాసినా, వీడియోలు తీసినా...వారిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల పరిధిలోకి తీసుకువచ్చారు. ఢిల్లీ పోలీసుల దృష్టిలో జర్నలిజం కూడా నేరమే!

కేంద్ర ప్రభుత్వం 2021 లోనే 'న్యూస్ క్లిక్'ను లక్ష్యంగా చేసుకుంది. వెబ్‌సైట్ కార్యాలయంపై, ప్రమోటర్, ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) దాడి జరిపింది. వారిపై మనీ లాండరింగ్ అభియోగాలు మోపింది. ఆ సమయంలోనే 'న్యూస్ క్లిక్' తమ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారి వివరాలను అందచేసింది. ఆర్‌బిఐ అనుమతితో అమెరికా లోని కొన్ని సంస్థలు, కంపెనీలు నిబంధనల ప్రకారం ఎలా నిధులు అందచేశాయో కూడా వివరించింది. 'న్యూస్ క్లిక్' సంపాదకులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించి, కోర్టు నుండి రక్షణ కూడా పొందారు. పుర్కాయస్థపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఢిల్లీ హైకోర్టు ఇ.డి ని ఆదేశించింది.

'న్యూస్ క్లిక్' నిధులు, పెట్టుబడుల క్రమంలో ఎలాంటి అక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగాయని నిరూపించలేకపోవడంతో మోడీ ప్రభుత్వం తన రూటు మార్చింది. ఇందులో భాగంగా, ఆగస్టు 5 నాటి 'న్యూయార్క్ టైమ్స్' వ్యాసాన్ని తనకు అనుకూలంగా వాడుకుంది. అమెరికా పౌరుడు, టెక్ కంపెనీ మాజీ యజమాని అయిన నెవిల్లె రాయ్ సింగమ్ పెట్టుబడులు, నిధులు అందచేసిన సంస్థలు, మీడియా సంస్థల నెట్‌వర్క్ వివరాలు ఆ వ్యాసంలో వున్నాయి. భారత్ లోని 'న్యూస్ క్లిక్' గురించి అసమగ్రమైన ప్రస్తావన మాత్రమే అందులో వుంది. భారత అధికారులు ఆ సంస్థపై దాడి చేశారన్నది వాస్తవం. అంతేకానీ ఆ సంస్థ ఎలాంటి తప్పులు చేసిందనే ప్రస్తావనే లేదు. అయితే, 'న్యూస్ క్లిక్'పై విషపూరితమైన దాడి చేయడానికి బిజెపి దీన్నొక సంకేతంగా వాడుకుంది. పైగా ఈ వెబ్‌సైట్‌కు చైనా నుండి నిధులు అందుతున్నాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి తప్పుడు ఆరోపణలు చేశారు. దాంతో, 'న్యూస్ క్లిక్'ను లక్ష్యంగా చేసుకోవడానికి చైనా కార్డును వాడుకోవాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించేసింది. ఆ వెంటనే ఢిల్లీ పోలీసుల కార్యాచరణ ఆరంభమైంది.

> **వీరికి సంధిస్తున్న ప్రశ్నావళి తీరు చూస్తుంటే, ఢిల్లీ పోలీసుల ఉద్దేశ్యాలు, వాటి వెనుక గల కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆలోచనలు అర్థమవుతున్నాయి. సిఎఎ వ్యతిరేక ఆందోళనలు, ఈశాన్య ఢిల్లీ అల్లర్లు, మతోన్మాద హింసాకాండకు సంబంధించిన వార్తలు, 2020-21లో రైతుల ఆందోళన కవరేజీలో పాల్గొన్నారా అంటూ జర్నలిస్టులను ప్రశ్నిస్తున్నారు. ఈ అంశాల గురించి రాసినా, వీడియోలు తీసినా...వారిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల పరిధిలోకి తీసుకువచ్చారు. ఢిల్లీ పోలీసుల దృష్టిలో జర్నలిజం కూడా నేరమే!**

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ప్రబీర్ పుర్కాయస్థ తదితరులపై నమోదు చేసిన ఎఫ్ఆఐర్ కాపీని ఎట్టకేలకు అరెస్టు చేసిన నిందితులకు అందచేశారు. అది కూడా పోలీసులను కోర్టు ఆదేశించిన తర్వాతనే జరిగింది. ఎఫ్ఐఆర్‌లో నిరంకుశమైన యుఎపిఎ, ఐపిసి సెక్షన్లు 153-ఎ, 120-బి లను (మతం, నేరపూరితమైన కుట్ర ప్రాతిపదికగా వివిధ వర్గాల మధ్య మతపరమైన శతృత్వాన్ని పెంపొందించినందుకు) వారిపై మోపారు.

ఆ ఎఫ్ఐఆర్ అంతా ఆరోపణలతో నిండిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసమ్మతి, అసంతృప్తులను సృష్టించాలనే, దేశ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను దెబ్బ తీయాలనే లక్ష్యంతో శత్రు శక్తులు ఏ విధంగా విదేశీ నిధులను భారత్ లోకి అక్రమంగా చొప్పించారో సాధారణ వర్ణనలు వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, కాశ్మీర్‌లను భారత్‌లో అంతర్భాగం కాదని చూపించేందుకు కుట్ర జరిగిందని కూడా ఆ ఎఫ్ఐఆర్ పేర్కొంది. అయితే ఈ ఆరోపణల్లో వేటినీ నిరూపించే సాక్ష్యాధారాలను అందచేయలేదు. పైగా, 2020-21లో ప్రజల నిత్యావసరాల సరఫరాలు, సేవలకు అంతరాయం కలిగేలా రైతాంగ ఆందోళనను సుదీర్ఘంగా పొడిగించేందుకు ప్రయత్నించారనే విపరీతమైన ఆరోపణలు చేశారు. ఇలా చేయడం ద్వారా, రైతుల ఆందోళనకు అప్రతిష్ట పాల్జేశారు. దాన్నొక విధ్వంసకర కార్యకలాపంగా ముద్ర వేశారు. జియోమి, వివో వంటి చైనా టెలికం కంపెనీల నుండి అందుకున్న ప్రయోజనాలకు ప్రతిగా ఆ కంపెనీలపై నమోదైన కేసుల్లో వాదించడానికి గానూ లీగల్ కమ్యూనిటీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి, దానికోసం ప్రచారం చేయడానికి కుట్ర పన్నారంటూ నిందితులపై వింతైన అభియోగాలు మోపారు. అక్కడితో ఆగకుండా, ఈ కుట్రను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు భారత్ లోకి అక్రమంగా విదేశీ నిధులను చొప్పించడం కోసం...ఈ రెండు చైనా టెలికం కంపెనీలు పిఎంఎల్ఎ, ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భారత్ లోకి వేలాది బూటకపు కంపెనీలను చొప్పించాయంటూ ఆరోపించారు. ఇంత తీవ్రమైన ఆరోపణలు చేసినా కూడా, ఈ కంపెనీలకు, 'న్యూస్ క్లిక్'కు లేదా నిందితులకు సంబంధాలున్నాయని చూపించలేకపోయారు.

పైన చెప్పినట్లుగా, చైనా వనరుల నుండి నిధులు అందుతున్నాయన్న తప్పుడు ఆరోపణలతో 'న్యూస్ క్లిక్' ప్రతిష్టను మసకబరచాలని లక్ష్యంగా పెట్టుకున్న మోడీ ప్రభుత్వ రాజకీయ ఉద్దేశ్యాలను ఎఫ్ఐఆర్ వెల్లడించింది. పైగా యుఎపిఎ నిబంధనలను మోపడాన్ని సమర్థించుకోవడానికి జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలను దీనితో ముడిపెట్టారు. ఈ 'న్యూస్ క్లిక్' వెబ్‌సైట్ వామపక్షాల భావజాలంతో పని చేసే, రైతులు, కార్మిక వర్గం ఉద్యమాలకు బలంగా నిలిచే వార్తా వెబ్‌సైట్ కావడమే ఇంతటి విషపూరితమైన దాడి జరగడం వెనుక గల ప్రధాన వాస్తవంగా వుంది. ఇటీవలే, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, భారతదేశంలో వామపక్ష అనుకూల శక్తులపై నిరంతరం పోరాడాలని పిలుపిచ్చారు.

'న్యూస్ క్లిక్'పై దాడి పత్రికా స్వేచ్ఛపై జరిగిన అతి దారుణమైన దాడి. అంతేకాదు, ప్రజాస్వామ్యం, పౌరుల హక్కులపై పెరుగుతున్న నిరంకుశ దాడుల్లో భాగం కూడా. అందువల్ల, పూర్తి శక్తియుక్తులతో, నిబద్ధతతో ఈ దాడులను ప్రతిఘటించాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

★

జనవాక్యం

టీచర్లను నియమించరూ...

వాకాడు మండలంలోని తీర ప్రాంత గ్రామం వల్లమేడు. ఈ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక కొన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 67 మంది విద్యార్థులు వున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల మేరకు విద్యార్థులకు ఆ పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలి. అయితే నేడు ఆ పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒక ఉపాధ్యాయిని మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు హాజరు రికార్డులు, పాఠశాల సమాచార నివేదికను అధికారులకు పంపడానికే ఎక్కువ సమయం ఖర్చయిపోతోంది. ఒకటో తరగతి నుండి 8వ తరగతి వరకు దాదాపు 40 సబ్జెక్టులను పాఠ్యాంశాల వారీగా చెప్పడానికి ఒక ఉపాధ్యాయుని మీద అధిక భారం పడుతోంది. దాంతో తరగతుల వారీగా బోధన పాఠ్యప్రణాళికల ప్రకారం జరగటం లేదని, అందుకు కారణం ఉపాధ్యాయుల కొరత అని, విద్యార్థులు తరగతికి తగిన విధంగా విద్యలో పురోగతి లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. గతంలో పాఠశాలలో సంపూర్ణ స్థాయిలో ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థుల సంఖ్య 80 నుంచి 100 మధ్య ఉండేది. అయితే ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల వెనుకబాటుతనాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను బయటి ప్రాంతాల పాఠశాలలో చేర్పించుకున్నారు. ఇలాగే కొనసాగితే తమ పాఠశాల ఉనికిని కోల్పోతుందని ప్రాథమిక స్థాయిలోనే ఈ పేద బిడ్డలు భవిష్యత్తు కాలరాయపడుతుందని గ్రామస్తులు కూడా ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం 'నాడు-నేడు' కార్యక్రమంతో పాఠశాలలో భౌతిక వనరులు సమకూర్చి భవనాలను మెరుగుపరిచింది. మంచి పౌష్టికాహారం, వసతులు కల్పించింది. అయితే పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన, హరిజన పేద పిల్లలను ప్రతిభావంతులైన విద్యార్థులుగా మాత్రం చేయడంలేదు. టీచర్లను నియమించి తమ పిల్లల భవిష్యత్తుకు న్యాయం చేయాల్సిందిగా తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుకుంటున్నారు.

- మస్తాన్ కమతం, వల్లమేడు, నెల్లూరు జిల్లా.

మద్యపానం మీద అప్పు...!

ముఖ్యమంత్రి జగన్, తన ఎన్నికల ప్రణాళికలో మద్యపాన నిషేధాన్ని ప్రముఖంగా చెప్పుకొన్నారు. అంచెలంచెలుగా ఐదు సంవత్సరాలలో మద్యపానాన్ని నిషేధిస్తానని, జనాన్ని నమ్మించి ఎన్నికలల్లో విజయం సాధించారు. మద్యపానాన్ని నిషేధించేందుకు కమిటీ పేరుతో ఒక అధ్యక్షుడు నెలకు నాలుగు లక్షల జీతం, కారు, డ్రైవరు, అసిస్టెంట్, వీళ్ళందరికీ జీతం...అంతా కలిపి సుమారు రూ.పది లక్షల ఖర్చుతో ఆ కమిటీ కొంతకాలం సాగింది. ఆ అధ్యక్షులవారు ఎప్పుడూ మద్యపాన నిషేధాన్ని గురించిగాని, తాగినందున వచ్చే నష్టాన్ని గురించి ఒక్క మీటింగ్ పెట్టినట్లు గుర్తులేదు. ఎందుకో ఆ అధ్యక్షులవారు ఆ పదవికి రాజీనామా చేశారు. మరి ఇపుడు ఆ కమిటీ ఏమయింది? మద్యపాన నిషేధ కమిటీ ఉన్నట్లా ...లేనట్లా? అంతేనా మద్యం తాగే ఆదాయాన్ని తాకట్టు పెట్టి వేల కోట్ల రూపాయాలు అప్పు చేసింది ప్రభుత్వం. మద్యం తాగేదాని మీద అప్పుచెయ్యటం ఏమిటి? ఆ ఇచ్చేవాడు సారాయి తాగటం మీద అప్పు ఇవ్వటం ఏమిటి? తీసుకునేవాడికి బుద్ధి లేకపోయినా, ఇచ్చేవాడికన్నా బుద్ధి ఉందా! ఈ అప్పు చాలా విచిత్రం. రేపు జనం సారాయి తాగడం పుర్తిగా, స్వచ్ఛందంగా మానేస్తారు అనుకోండి. ఆ అప్ప ఎలా తీరుస్తారు? జనం సారాయి మానేశారని ఇచ్చినవాడు ఊరుకుంటాడా? ఇపుడు మద్యపాన నిషేధ కమిటీ రాష్ట్రంలో ఉన్నట్టా లేనట్టా !!

- నార్నె వెంకట సుబ్బయ్య

ఉగ్రవాదం అగ్ర రాజ్యాల చలువ

ఇజ్రాయిల్, హమాస్ దాడులు ప్రతి దాడుల్లో పెద్ద యెత్తున పౌరులు చనిపోతుండడం అత్యంత బాధాకరం. ఈ భీకర పోరు అగ్ర రాజ్యాల స్వార్థానికి, వారి స్వంత లాభాల కోసం ఉన్న మంటల్లో పోస్తున్న ఆజ్యానికి కొండ గుర్తు. రక్షణ, ఆయుధ సంపత్తి, అగ్ర రాజ్య స్నేహాలు, అంతర్గత నిఘా వ్యవస్థ బలంగా ఉన్న ఇజ్రాయిల్‌పై ఈ స్థాయి దాడి చెయ్యడం హమాస్‌కి దుస్సాహసం. అయితే అక్కడ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితి, అధ్యక్షుడిపై దేశంలో కొనసాగుతున్న వ్యతిరేక వాతావరణం కారణంగా ఇదే సరైన సమయమని భావించి అమానుష దాడికి ఒడిగట్టింది. మరోవైపు ఇదే అదనుగా ఇరాన్, లెబనాన్‌లు హమాస్ కు మద్దతుగా నిలిచాయి. అమెరికా ఇజ్రాయిల్‌కు బాసటగా నిలబడగా, చైనా, రష్యాలు మౌనం వహిస్తాయి. కొండొకచో పాలస్తీనా తరపున ఉన్నట్టు సంకేతాలు ఇస్తాయి. ఇలా అగ్ర రాజ్యాలు తమ స్వంత లాభాలకు అనుకూలంగా మంటల్ని ఎగదోస్తుంటాయి. సమస్యల్ని చావనివ్వవు. మంటల్ని ఆరనివ్వవు. ఫలితంగా ప్రపంచ శాంతి ఒక భ్రాంతిగా మిగిలి పోతుంది. ఇజ్రాయిల్ పాలస్తీనా సమస్య మూలాల్లోకి పోకుండా పైపైన పరిష్కారాలు సాధ్యం కావు. ప్రపంచంలో ఏ మూల అశాంతి ఉన్నా అది అంతటికీ ప్రమాదమే. ఇప్పుడు చూస్తున్నది అదే.

- డా. డి.వి.జి.శంకర రావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

మోడీ 'స్వచ్ఛ భారత్' ఓ పగటి కల

వ్యాఖ్య

కె. శాంతారావు

రైతు శ్రమలాగానే పారిశుధ్య శ్రమ కూడా మన దేశంలో విస్మరణకు గురౌతున్నది. ఈ రెండు శ్రమలూ అమూల్యమైనవి. ఒకటి ఆహార భద్రతను కల్పిస్తే మరొకటి ఆరోగ్య భద్రతను కల్పిస్తుంది. పరిశుభ్రత లేకుండా ప్రజారోగ్యం ఉండదు. లక్షల రూపాయల జీతం ఇస్తామన్నా పారిశుధ్యం, సఫాయి పనులకు చాలామంది ముందుకు రారు. ఎందుకంటే ఆ దుర్గంధ దుర్భర పరిస్థితులను భరించడం, వాటి మధ్యన పనిచేయడం కష్టసాధ్యం. స్వతంత్ర భారతావని అమృతోత్సవ వేడుకలు (75 ఏళ్ళు) జరుపుకుంటున్న ఈ తరుణంలో సైతం దేశవ్యాప్తంగా ఇంకా 20 లక్షల మందికి పైగా సఫాయి కార్మికులు మానవ మల మూత్రాలను చేతులతో తట్టలతో ఎత్తి పారబోయడం, మ్యాన్‌హోల్స్‌లో పూర్తిగా దిగబడి మురికిని తొలగించడం ఎంతటి నరకప్రాయమో ఊహించుకోవచ్చు. దీనినే అమానవీయ సఫాయి పని (ఇన్‌హ్యూమన్ స్కావింజర్స్ వర్క్) అని కూడా అంటున్నారు. పాలకుల చిత్తశుద్ధి, రాజకీయ సంకల్పంతో కూడిన విధివిధానాలే పారిశుధ్య పనికి న్యాయం చేయగలవు తప్ప పైపై నాటకాలు ఎంత ఆడితే మాత్రం ఏం ప్రయోజనముంటుంది?

'స్వచ్ఛ భారత్-స్వాస్థ భారత్' అంటూ ప్రధాని మోడీ మరలా చీపురు పట్టారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మొన్నటికి మొన్న 'స్వచ్ఛత కీ సేవా' కార్యక్రమంలో వినూత్నంగా ఫిట్‌నెస్ ఆరోగ్య సంరక్షణను జతచేశారు. ఇందుకు సంబంధించి ఫిట్‌నెస్ నిపుణుడు అంకిత్ బైయాన్ పూరియాను కలుపుకున్నారు. ప్రధాని పిలుపు మేరకు దేశమంతటా జరిగిన కార్యక్రమంలో లక్షలాది మంది స్వచ్ఛందంగా పాల్గొన్నట్టు మీడియా తెలిపింది. బస్టాండ్లు, మార్కెట్లు, రహదారులు, జలవనరులు, తీరప్రాంతాలు, బడులు, గుడులు, గోశాలలు వీరు శుభ్రపరిచిన ప్రాంతాలు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన అధికార ప్రచారం 'ఎక్స్'లో ఈ విధంగా షేర్ అయింది. 'నేడు దేశమంతా స్వచ్ఛతపై దృష్టి పెట్టింది. నేను బైయాన్ పూరియా కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నాం. కేవలం పరిసరాలను శుభ్రపరచడమే కాదు. ఫిట్‌నెస్, ఆరోగ్యం కూడా ముఖ్యం. ఇదంతా స్వచ్ఛ భారత్ స్వాస్థ భారత్ కోసమే' అని ప్రధాని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అదే మీడియా తెలిపింది. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు...ఓహ్ ఒకరేమిటి ఇలా ఎంతోమంది రంగంలోకి వచ్చి చీపుర్లకు పని చెప్పారట. ప్రైవేటు కంపెనీలు, ధార్మిక సంస్థలు కూడా ఈ శ్రమదానంలో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషమని వివరించింది. దేశాన్ని పరిశుభ్రంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానించుకున్నదని, ఇదొక సవాలు, సాహసమని, చెత్త రహిత భారత్ అనే కలను సాకారం చేసుకుందామని, క్రికెట్ లీడరు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా ఇందుకు మద్దతు ఇచ్చారనీ...! ఇలా ఇలా ఊదరగొట్టింది. నిజమే. అయితే స్వచ్ఛ భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా గాంధీని (చీపురు పట్టుకున్న గాంధీ చిత్రంతో సహా) ఉపయోగించుకుంటున్న బి.జె.పి. పారిశుధ్యం కృషిలో గాంధీ అభిప్రాయాలకు ఏమైనా విలువిస్తుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

'మనకు స్వేచ్ఛా భారత్ ఎంత ముఖ్యమో స్వచ్ఛ భారత్ అంతే ముఖ్యం' అని గాంధీజీ నిరంతరం నినదించాడు. పారిశుధ్యం పనిని పుణ్యకార్యంగా భావించాలని తనదైన శైలిలో చెప్పాడు. నమ్మాడు, ఆచరించాడు. స్వహస్తాలతో దొడ్లు శుభ్రపరిచి ఆరాధ్యుడయ్యాడు. స్వాతంత్ర్యానంతరం మన భారత్ పచ్చని ప్రకృతి, పంట పొలాలతో నిత్యం శోభిల్లాలని ఆకాంక్షించాడు.

కారణం ఏదైతేనేం...స్వచ్ఛత వైపు మరో అడుగు అంటూ ప్రధాని అయిన కొత్తలోనే మోడీ 2014 లోనే స్వచ్ఛ భారత్ మిషన్ (క్లీన్ ఇండియా మిషన్) ప్రారంభించారు. ఈ మిషన్ ఓ ప్రతిష్ఠాత్మక పథకమని కూడా అప్పుడు చెప్పుకొచ్చారు. 2014-19 ఐదేళ్ల కాలంలో 62 వేల కోట్ల రూపాయల నిధులతో నాలుగు వేల పట్టణాలకు పారిశుధ్య సేవలను అందించనున్నట్టు ప్రకటించారు. 2019 అక్టోబరు 2 మహాత్మా గాంధీ 150వ జయంతికల్లా భారత్‌ను బహిరంగ మల మూత్ర విసర్జనా రహిత దేశంగా మార్చనున్నట్టు తెలిపారు. గ్రామాలలో సైతం కమ్యూనిటీ, వ్యక్తిగత టాయ్‌లెట్ల నిర్మాణానికి తోడ్పడి ఓ.డి.ఎఫ్ (ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ) సాధిస్తామని పేర్కొన్నారు. ఇదో స్వచ్ఛతా ఉద్యమం అని పేర్కొంటూ అమితాబ్ బచ్చన్, అమీర్ ఖాన్, సచిన్ టెండుల్కర్, సానియా మీర్జా వంటి ప్రముఖుల్ని ఎందరినో రంగంలోకి దింపారు. మరేమైంది? మోడీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్లలో స్వచ్ఛ భారత్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. కథ మళ్ళీ మొదటికి వచ్చినట్టు అర్థమయింది. గ్రామాల్లో, నగరాల్లో ఎక్కడ తిరిగినా ఎవరికి వారికి ఇది ప్రత్యక్ష అనుభవ సత్యం.

ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం, మురికి తాండవిస్తూనే ఉన్నది. నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఎక్కువ భాగం బహిరంగ మల విసర్జన ప్రాంతాలుగా కన్పిస్తూనే ఉంటాయి. అసలు దేశంలో సగం కుటుంబాలకు మాత్రమే (49 శాతం) మెరుగైన పారిశుధ్య సేవలు అందుతున్నాయని జాతీయ కుటుంబ సర్వే తెలిపింది. ముఖ్యంగా పేదరికంతో మురికి జతకూడి ఉంటుందనే విషయం మనం మరువరాదు. నగరాలు, పట్టణాల్లో మురికివాడలు పెరుగుతూనే ఉన్నాయి. గ్రామాలు దారిద్ర్యంతో అల్లాడుతూనే ఉన్నాయి. మురికిని తొలగించాలంటే ముందుగా పేదరిక నిర్మూలన జరగాల్సిందే. ఇందులో రెండో అభిప్రాయానికి తావు లేదు, పేదలకు తాగు నీరే కరువైనప్పుడు టాయిలెట్ల నిర్మాణంతో వారికి పని ఏమి? మిషన్ యాటిట్యూడ్ (దృక్పథం) అంటే తాను నిర్విరామంగా చేస్తూ ఇతరులచే ఆ పని చేయించడం, గాంధి కృషి ఆ విధంగా ఉంది గనుకనే ప్రజా నాయకుడయ్యాడు.

> **2019 అక్టోబరు 2 మహాత్మా గాంధీ 150వ జయంతికల్లా భారత్‌ను బహిరంగ మల మూత్ర విసర్జనా రహిత దేశంగా మార్చనున్నట్టు మోడీ తెలిపారు. గ్రామాలలో సైతం కమ్యూనిటీ, వ్యక్తిగత టాయ్‌లెట్ల నిర్మాణానికి తోడ్పడి ఓ.డి.ఎఫ్ (ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ) సాధిస్తామని పేర్కొన్నారు. ఇదో స్వచ్ఛతా ఉద్యమం అని పేర్కొంటూ అమితాబ్ బచ్చన్, అమీర్ ఖాన్, సచిన్ టెండుల్కర్, సానియా మీర్జా వంటి ప్రముఖుల్ని ఎందరినో రంగంలోకి దింపారు. మరేమైంది? మోడీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్లలో స్వచ్ఛ భారత్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. కథ మళ్ళీ మొదటికి వచ్చినట్టు అర్థమయింది. గ్రామాల్లో, నగరాల్లో ఎక్కడ తిరిగినా ఎవరికి వారికి ఇది ప్రత్యక్ష అనుభవ సత్యం.**

ప్రపంచంలో ఏ దేశంలో లేనంతగా మన దేశం మానవ వనరులతో అలరారుతున్నది. చిత్తశుద్ధితో కృషి చేసినపుడు ఏదీ సాధ్యం కాకమానదు. చెత్త, మురికి ఎక్కువగా పేరుకు పోవడానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాటి వాడకం. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వ విధి విధానాలు తోడ్పడాలి తప్ప అది అదే, ఇది ఇదే అన్నట్టు వ్యవహరిస్తే చివరకు స్వచ్ఛ భారత్ శ్రమదానం ఓ ఫార్స్‌గా, మొక్కుబడి కార్యక్రమంగా మిగిలిపోతుంది. ఇప్పుడు జరుగుతున్నది అదే. అలాగే పచ్చదనం అడవుల పెంపకానికి, ప్రకృతి సంరక్షణకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పనా చర్యలు చేపట్టాలి. పౌరుల దైనందిన జీవనంలో పచ్చదనం-పరిశుభ్రత అంతర్భాగం అయ్యేలా ఎక్కడికక్కడ నిర్దిష్ట ప్రణాళికలు రచించి అమలు పరచాలి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అందర్నీ భాగస్వాముల్ని చేయాలి. నాయకుడు ముందుండి నడిపించాలి. లేని పక్షంలో స్వచ్ఛ భారత్ అనేది ఎప్పటికీ నిజంగాని ఓ పగటి కలగానే మిగిలిపోతుంది.

/వ్యాసకర్త సెల్ : 9959745723 /

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ

నిట్ నం.70/టి.ఓ/2023-24, **ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు** తేది: 10-10-2023

కృష్ణా డివిజను లో 1 భవనము పని కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడ్డాయి. అంచనా విలువ: ఎమ్‌పిఎల్ఏడిఎస్ (గ్రాంట్స్) క్రింద రూ. 58.00 లక్షలు. బిడ్ అప్లోడ్ మరియు డౌన్లోడ్ మొదలయే తేది: 16.10.2023 నుండి. తదుపరి వివరాలకు **www.tender.apeprocurement.gov.in** లో చూడవచ్చును. ఫోన్ నం.6305693265.

సం/-సూపరింటెండెంట్ ఇంజనీరు,
పంచాయతీరాజ్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

DIPRNo.11226/CL/ADVT/1/1/2021-22

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS
రిజిస్టర్డు మరియు కార్పొరేట్ ఆఫీసు: డోర్ నం.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. సిఐఎన్: **U67120TG2007PLCO53327**, టెలి: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇమెయిల్: co@paras.org.in వెబ్‌సైట్: www.paras.org.in

విక్రయం గురించి తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద

టు: **1. దండు సుబ్బరాజు, తండ్రి. అప్పలరాజు, 1-56ఎ, నాగన్న చెరువు, చోరంపూడి కృష్ణా జిల్లా, 521323. 2. నేరేళ్ల వెంకట రామ్మోహనరావు, హౌ.నం.20-105/1, వివేకానందనగర్, రవీంద్ర భారతి స్కూల్ వద్ద, ఆకివీడు 543235, 3. బోనం వెంకటేశ్వరరావు, 5-90, బ్యాంక్ సెంటర్, జనార్ధపురం, కృష్ణా జిల్లా-521321.**

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ (2002 యొక్క 54 యాక్ట్) యొక్క నిబంధనల క్రింద బకాయిల రియలైజేషన్ కొరకు **శ్రీ.దండు సుబ్బరాజు** ఎన్‌పిఏ ఖాతాలో సెక్యూరిటీల అమ్మకం.

సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి ద్వారా తేది 27.02.2020న డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగిందని దయచేసి గమనించగలరు. డిమాండ్ చేసిన మొత్తం రూ.**2,69,21,154/- (రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల ఇరవై ఒక వేల ఒక వందా యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** 31.01.2020 నాటికి బకాయి తో పాటు తదుపరి వడ్డీ, ఛార్జీలు మొదలైనవి సదరు డిమాండ్ నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది. మరియు మీరు చెప్పిన డిమాండ్ నోటీసును పాటించడంలో విఫలమయ్యారు. అయితే, అధీకృత కంపెనీ అధికారి ఖాతాలోని షెడ్యూల్ ప్రాపర్టీలను 03.08.2023న స్వాధీనం చేసుకున్నారు షెడ్యూల్ ఆస్తులు మరియు ఇతర సెక్యూరిటీలను స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా ఖాతా, మీరు కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడానికి ఎంచుకోలేదు. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత ఎప్పుడైనా టెండర్లను ఆహ్వానించడం ద్వారా/ బహిరంగ వేలం ద్వారా షెడ్యూల్ ఆస్తులను విక్రయించడం అవసరంగా మారింది. విక్రయ నోటీసు ద్వారా వేలం తదుపరి వివరాలు తెలియజేయబడతాయి విడివిడిగా జారీ చేయబడే నోటీసు మరియు ఆస్తులు అత్యధిక బిడ్డర్/లకి విక్రయించబడతాయి. బకాయి చెల్లించడానికి ఉన్న రూ.4,10,48,922/- (నాలుగు కోట్ల పది లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) 30.09.2023 నాటికి ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోపు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించడానికి మీరు ఇంకొకసారి పిలువబడ్డారు. విఫలమైతే, సర్ఫేసీ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం షెడ్యూల్ ఆస్తుల విక్రయాన్ని కొనసాగించడానికి మేము నిర్బంధించబడతాము. సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) యొక్క షరతులలో కూడా దయచేసి గమనించండి. బకాయిలు చెల్లించడం ద్వారా ఎప్పుడైనా మీ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు మీకు ఉంది. బహిరంగ వేలం కోసం నోటీసును ప్రచురించే తేదీకి ముందు లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లను ఆహ్వానించడం లేదా సురక్షిత ఆస్తిని విక్రయించడానికి ప్రైవేట్ ఒప్పందం మాత్రమే. ఇది హక్కుకు పక్షపాతం లేకుండా ఉంటుంది గడువులోగా ఖాతాలో ఉన్న మిగిలిన సెక్యూరిటీల విక్రయానికి కంపెనీ కొనసాగుతుంది.

ఆస్తుల షెడ్యూల్ : ఆస్తి నం.1: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం యొక్క ప్లాట్ నం.46, 47, 84, 87, 88, 89, 90, 91, 92, 93, 94, 95, 96, 97, 98, 99, 100, 101, 102, 64, 65, ఆర్ఎస్ నం.10/1 వద్ద శ్రీ. దండు సుబ్బరాజు పేరు మీద ఉన్న ఖాళీ సైట్లు మరియు హద్దులు:

అంశం నం.1: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ ప్లాట్ నం.46 విస్తీర్ణం 204 చ.గ.లు. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.47 సైట్, దక్షిణం: ప్లాట్ నం.42 సైట్, పడమర: ప్లాట్ నం.44 ఉత్తర భాగం కొంత మేరకు మరియు ప్లాట్ నం.45 కొంత మెరకు, ఉత్తరం: 33 అ.ల రోడ్డు.
అంశం నం.2: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం..47 విస్తీర్ణం 246 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: దొండపై దుర్గారావు స్థలం, దక్షిణం: ప్లాట్ నం.41 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం.46 యొక్క సైట్, ఉత్తరం: 33 అ.ల రోడ్డు.
అంశం నం.3: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ ప్లాట్ నం.84 విస్తీర్ణం 202 చ.గ.లు. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.85 యొక్క సైట్ దక్షిణం: విక్రేతల స్థలం, పడమర: 33 అ.ల.రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం. 83 యొక్క సైట్
అంశం నం.4: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.87 విస్తీర్ణం 200 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: 33 అ.లు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.86 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం.82 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.88 యొక్క సైట్.
అంశం నం.5: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.88 విస్తీర్ణం 200 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: 33 అ.ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.87 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం.81 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.89 యొక్క సైట్
అంశం నం.6: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.89 విస్తీర్ణం 200 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: 33 అ.ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.88 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం.80 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.90 యొక్క సైట్
అంశం నం.7: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.90 విస్తీర్ణం 200 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: 33 అ.లు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.89 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం. 79 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.91 యొక్క సైట్
అంశం నం.8: ఆర్ .ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.91 విస్తీర్ణం 369 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: 33 అ.ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.90 యొక్క సైట్, పడమర: ప్లాట్ నం.78 యొక్క సైట్, ఉత్తరం: 40 అ.ల రోడ్డు
అంశం నం.9: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.92 విస్తీర్ణం 257 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నం.93 యొక్క సైట్, దక్షిణం: 33 అ.ల రోడ్డు, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.95 యొక్క పశ్చిమ భాగం సైట్
అంశం నం.10: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.93 విస్తీర్ణం 257 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నం.94 యొక్క సైట్, దక్షిణం: 33 అ.ల.రోడ్డు, పడమర: ప్లాట్ నం.92 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.95 యొక్క సైట్ మధ్య భాగం
అంశం నం.11: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.94 విస్తీర్ణం 306 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: దొండపటి దుర్గా రావు యొక్క స్థలం, దక్షిణం: 33 అ.ల రోడ్డు, పడమర: ప్లాట్ నం.93 యొక్క సైట్, ఉత్తరం: ప్లాట్ నం.95 యొక్క తూర్పు భాగం సైట్
అంశం నం.12: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.95 విస్తీర్ణం 371 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: దొండపాటి దుర్గారావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.92,93,94 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.96 యొక సైట్
అంశం నం.13: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.96 విస్తీర్ణం 334 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్య చంద్ర దావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం. 95 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.97 యొక్క సైట్
అంశం నం.14: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.97 విస్తీర్ణం 301 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్ర రావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.96 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.98 యొక్క సైట్
అంశం నం. 15: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.98 విస్తీర్ణం 271 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్రరావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.97 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.99 యొక్క సైట్
అంశం నం.16: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.99 విస్తీర్ణం 231 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్రరావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.98 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.100 యొక్క సైట్
అంశం నం.17: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.100 విస్తీర్ణం 195 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్రరావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.99 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.101 యొక్క సైట్
అంశం నం.18: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.101 విస్తీర్ణం 175 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్రరావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.100 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్నం.102 యొక్క సైట్
అంశం నం.19: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.102 విస్తీర్ణం 227 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: డి.సూర్యచంద్రరావు యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నం.101 యొక్క సైట్, పడమర: 33 అ.ల రోడ్డు, ఉత్తరం: 40 అ.ల రోడ్డు
ఆస్తి నం.2: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం యొక్క ప్లాట్ నం.64 మరియు 65, ఆర్.ఎస్ నం.10/1 వద్ద శ్రీ. దండు సుబ్బరాజు పేరు మీద ఉన్న ఖాళీ సైట్లు.
అంశం నం.1: అదే ఏరియా యొక్క ఆర్.ఎస్ నం.10/1 లో దక్షిణం వైపు యొక్క ప్లాట్ నం.64 విస్తీర్ణం 200 చ.గ.లు బయటకు 100 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నం.71 యొక్క దక్షిణం వైపు భాగం, దక్షిణం: ప్లాట్ నం.65 యొక్క సైట్, పడమర: 40 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.64 యొక్క ఉత్తరం వైపు
అంశం నం.2: ఆర్.ఎస్ నం.10/1 లో సైట్ యొక్క ప్లాట్ నం.65 విస్తీర్ణం 200 చ.గ.లు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నం.70 యొక్క సైట్, దక్షిణం : ప్లాట్ నం.66 యొక్క సైట్, పడమర: 40 అ.ల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.64 దక్షిణం వైపు భాగం

తేది: 07.10.2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి మరియు చీఫ్ మ్యానేజర్
పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ & సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS
రిజిస్టర్డు మరియు కార్పొరేట్ ఆఫీసు: డోర్ నం.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. సిఐఎన్: **U67120TG2007PLCO53327**, టెలి: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇమెయిల్: co@paras.org.in వెబ్‌సైట్: www.paras.org.in

విక్రయం గురించి తెలియజేస్తూ నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద

టు: **శ్రీ.బోనం శ్రీనివాసరావు,** తండ్రి. మోహన రావు బోనం నందివాడ, జనార్ధనపురం మండలం కృష్ణాజిల్లా 521321. 2. **శ్రీ.నేరెళ్ల వెంకట రామ్మోహనరావు,** ఇంటి నం.20-105/1, వివేకానంద నగర్, రవీంద్ర భారతి స్కూల్ వద్ద, ఆకివీడు-543235. **3. శ్రీ.గుడాటి నాగేశ్వరరావు,** తండ్రి. జి.వి.వి. సత్యనారాయణ, డో.నం.1-122, గొల్లవానితిప్ప, రామయ్యగారి వీధి, లోసరిగుంట్ల పాడు, భీమవరం మండలం 534239.

షెడ్యూల్-1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయవాడ రూరల్ మండలం, గుణదల రిజిస్ట్రార్స్ ఆఫీసు, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ, ప్రసాదంపాడు గ్రామం, డి.నెం.10-1/8, ఆర్.ఎస్.నెం. 84/2, ప్లాట్ నెం. 34 నందు 220 చ॥గ॥ విస్తీర్ణం స్థలం. హద్దులు: తూర్పు: బోయపాటి అప్పారావు యొక్క ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం.35 యొక్క ఆస్తి, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: బోది సాంబయ్య యొక్క ఆస్తి. ఈ నాలుగు హద్దులలో 220 చ॥గ॥ లేదా 183.948 చ॥మీ॥ స్థలం నందు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటా 31.428 చ॥గ॥ లేదా 26.277 చ॥మీ॥ స్థలం. షెడ్యూల్-2: పైన షెడ్యూల్-1 స్థలం నందు నిర్మించిన "జ్యోతి రెసిడెన్సీ" పేరు గల అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1. హద్దులు: తూర్పు: బాల్కనీ (వరండా), దక్షిణం: బాల్కనీ (వరండా), పడమర: పార్కింగ్ ఏరియా, ...
రిజర్వు ధర: రూ. 20,27,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,02,700/-
... www.canarabank.com ... www.bankeauctions.com ...
తేది: 11-10-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD — గాంధీనగర్ బ్రాంచి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా
స్వాధీనత ప్రకటన APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)
...
తేది: 09-10-2023 ప్రదేశం: గాంధీనగర్ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ — డిమాండ్ నోటీసు
...
తేది: 11.10.2023, విజయవాడ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank — పోతుమర్రు బ్రాంచ్ (13744) శ్రీ ఎన్.ఎస్ రాజు కాంప్లెక్స్, పోతుమర్రు, కృష్ణా జిల్లా-521344. ఫోన్:9440127241
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ...
తేది: 06.10.2023 ప్రదేశం: పోతుమర్రు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ — గాంధీనగర్ బ్రాంచి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా — స్వాధీనత ప్రకటన APPENDIX IV ...
తేది: 09-10-2023 ప్రదేశం: గాంధీనగర్ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD BANKING THAT'S ★ TWICE AS GOOD — ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి 27-6-170, అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.
అమ్మకం ఉద్దేశించిన నోటీసు [ఇ-వేలం పద్ధతి కొరకు తొలి సవర్]
...
రిజర్వు ధర: రూ.18,15,000/- ఇంఎడి: రూ.2,00,000/- బిడ్ పెంపు: రూ.10,000/-
వేలం తేది & సమయం: 30.10.2023న ఉ.11.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు
ఆస్తి ఐడి: IDIB50443476700
... https://www.mstcecommerce.com/auctionhome/ibapi ...
తేది: 06.10.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — పురుషోత్తపట్నం బ్రాంచ్ (13752) — సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 06.10.2023 ప్రదేశం: పురుషోత్తపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలి

- 'ఇండియా' విజయానికి కృషి చేయాలి
- పార్టీని అనేక రెట్లు బలోపేతం చేయాలి
- మహారాష్ట్రలో బహిరంగ సభలో సిపిఎం నేతలు పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా ఫోరం విజయానికి కృషి చేయాలని సిపిఎం నేతలు పిలుపు ఇచ్చారు. మహారాష్ట్రలోని థానే, పాల్ఘర్ జిల్లాలలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 10ను అమరవీరుల దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారు. 1945 అక్టోబర్ 10న వర్లీ ఆదివాసీ తిరుగుబాటులో మొదటి ఐదుగురు అమరవీరులను బ్రిటిష్ పాలనలోని పోలీసులు కాల్చి చంపారు. 1996 అక్టోబర్ 10న ప్రజా నాయకుడు కామ్రేడ్ గోదావరి పరులేకర్ వేలాది మంది ప్రజల సమక్షంలో, ప్రధానంగా ఆదివాసీల సమక్షంలో పాల్ఘర్ జిల్లాలోని తలసరి వద్ద దహనం చేసిన రోజు.

ఈ రెండు సందర్భాలను పురస్కరించుకుని ఈ ఏడాది అక్టోబర్ 10న పాల్ఘర్, థానే జిల్లాల్లోని దాదాపు అన్ని మండలాల నుండి 30,000 మందికి పైగా ప్రజలు దేశంలోని అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారులలో ఒకటైన ముంబయి-అహ్మదాబాద్- జైపూర్-ఢిల్లీ జాతీయ రహదారిని, పాల్ఘర్ జిల్లాలోని దహను మండలంలో చరోటి వద్ద రోడ్డును కొన్ని గంటల పాటు దిగ్బంధించారు. సిపిఎం, ఏఐకేఎస్, సీఐటీయు, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఏఆర్ఎం థానే, పాల్ఘర్ జిల్లా కమిటీలు సంయుక్తంగా ఈ ఆందోళనను నిర్వహించాయి.

2023 మార్చి, ఏప్రిల్‌లలో రాష్ట్రవ్యాప్తంగా ఎఐకెస్ నేతృత్వంలో జరిగిన రెండు కిసాన్ లాంగ్ మార్చ్‌లు, 2023 మేలో పాల్ఘర్, థానే జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ఏఐకేఎస్, ఐద్వా ఆద్వర్యంలో నాలుగు భారీ ర్యాలీలు, హాస్టల్ అడ్మిషన్‌ల కోసం ఎస్ఎఫ్ఐ విజయవంతమైన పోరాటం ఈ ఆందోళనకు నాంది పలికాయి. భూమి, ఆహార భద్రత, ఉపాధి హామీ, విద్య, ఇతర రంగాలకు సంబంధించి డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. అయితే, అమలులో నెమ్మదిగా ఉంది. అందుకే జిల్లావ్యాప్తంగా ఈ భారీ ర్యాలీ, జాతీయ రహదారి దిగ్బంధనానికి పూనుకున్నారు.

అటవీ, ఇనామీ, దేవాలయం, పాత భూస్వాముల భూములను తమ పేర్లపైకి ఇవ్వాలని, సాగులో ఉన్న రైతులు, ఆహార భద్రత, పీడీఎస్, ఉపాధి హామీ, విద్యుత్తు, విద్య, ఆరోగ్యం మొదలైన వాటికి సంబంధించి గతంలో అంగీకరించిన డిమాండ్లన్నింటినీ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ (డీఎం) సంతకం చేసిన లేఖను తలసరి, దహను తహశీల్దార్లు తీసుకొచ్చిన తర్వాతే ఆందోళన ముగిసింది. ఆ తరువాత చరోటీలో భారీ బహిరంగ సభ జరిగింది. దీనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే వినోద్ నికోల్ అధ్యక్షత వహించగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ నార్కర్, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి కిరణ్ గహలా, రాష్ట్ర కమిటీ సభ్యులు రడ్కా కలంగ్డా, లక్ష్మణ్ డోంబ్రే, చందు ధంగ్డా, భరత్ వలంబ, లహనీ దౌదా, ప్రాచీ హతివ్లేకర్, ఇంకా చంద్రకాంత్ ఘోరా?నా, యశ్వంత్ బుధార్, అమత్ భవార్, సునీల్ సర్వే, భాస్కర్ మ్హసే, రాజేష్ దాల్వీ ప్రసంగించారు.

వక్తలందరూ వార్లీ ఆదివాసీ తిరుగుబాటు, తరువాత జరిగిన పోరాటాల ఘనమైన వారసత్వాన్ని గుర్తు చేసుకున్నారు. కేంద్రంలోని బిజెపి-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, గిరిజన వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల, మత, నియంతృత్వ స్వభావం, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. అటవీ సంరక్షణ చట్టం (ఎఫ్‌సిఎ), అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) అమలులో నిర్లక్ష్యం, షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల పొడిగింపు చట్టం (పెసా)ను నీరుగార్చడంలో ఆదివాసీ వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల సవరణలతో కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని విమర్శించారు.

న్యూస్‌క్లిక్, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దారుణమైన దాడి, ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిల అరెస్టులను ఖండించారు. నాందేడ్, ఔరంగాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతతో పలువురు మరణించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని ఎండగట్టారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం, ఇండియా కూటమి విజయానికి కృషి చేయాలని, పార్టీని, అన్ని బహుజన ఫ్రంట్‌లను అనేక రెట్లు బలోపేతం చేయాలని పిలుపుతో బహిరంగ సభ ముగిసింది.

ప్రపంచ ఆవిష్కరణలకు కేంద్రంగా భారత్

- ప్రధాని మోడి

న్యూఢిల్లీ : దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే ప్రపంచ ఆర్థికాభివద్ధిలో భారత్ మెరుగైన స్థానానికి చేరుకుంటోందని ప్రధాని మోడి అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్' పేరుతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ దేశాల వద్ధి రేటు అంచనాలను విడుదల చేసింది. భారత్ వద్ధి రేటు అంచనా 6.3 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ పేర్కొంది. ఇటీవల భారత్ వద్ధి రేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.5 శాతంగా పేర్కొంది. దానికి 0.2 శాతం తగ్గించి 6.3గా ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత జులైలో భారత్ వద్ధి రేటును 6.1 శాతంగా ఐఎంఎఫ్ పేర్కొనడం గమనార్హం. ఈసారి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా వద్ధి రేటు భారత్ కంటే తక్కువగా ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ అంచనాలను ఉద్దేశించి ప్రధాని మోడి ట్వీట్ చేశారు. " దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే అంతర్జాతీయ ఆర్థికాభివద్ధికి, ఆవిష్కరణలకు భారత్ కేంద్రంగా నిలుస్తోంది. సుసంపన్నమైన భారత్‌ను సాధించే దిశగా మన ప్రయాణాన్ని బలోపేతం చేస్తూ ముందుకు సాగుదాం. మన సంస్కరణలను మరింత పెంచుదాం " అని ప్రధాని పేర్కొన్నారు.

పుదుచ్చేరిలో ఏకైక మహిళా మంత్రి రాజీనామా

చెన్నై : పాండిచ్చేరి ప్రభుత్వంలోని ఏకైక మహిళా మంత్రి చంద్ర ప్రియాంక తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజకీయాలు కుట్రలతో నిండిపోయాయని, డబ్బుమయంగా మారిపోయాయని అన్నారు. రాజకీయాల్లో కులతత్వం పెరిగిపోయిందని, లింగ వివక్ష సర్వసాధారణంగా మారిపోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను రాజీనామా చేస్తున్నట్టు ఇన్‌ఛార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రికి రంగస్వామికి లేఖ పంపారు. కాగా, లేఖలో ప్రియాంక సంచలన ఆరోపణలు చేశారు. ఎఐఎన్ఆర్‌సి-బిజెపి సంకీర్ణంలో నడుస్తున్న ప్రభుత్వంలో కుల వివక్ష, లింగ వివక్ష, కుట్ర రాజకీయాలు, ధనబలాన్ని తట్టుకోలేక తన మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. ప్రజల మద్దతు లేకపోయినా ధన బలమున్న వారికి ఈ పదవి ఇచ్చి ద్రోహం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన తన నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అభ్యర్థించారు. పాండిచ్చేరిలో ప్రియాంక ఏకైక మహిళా ఎమ్మెల్యే కూడా. ప్రియాంక రాజీనామాపై స్పందించేందుకు ముఖ్యమంత్రి రంగస్వామి నిరాకరించారు. ప్రియాంక రాజీనామాపై అడిగేందుకు ఆయన ఛాంబర్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులపై రంగస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆహ్వానించకుండా ఎందుకు వచ్చారని మండిపడ్డారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో 40 ఏండ్ల తర్వాత ప్రియాంక మొదటిసారి 2021లో మహిళా మంత్రిగా స్థానం పొందారు. అప్పట్లో ఆమె ఎన్.రంగస్వామి నేతత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. కరైకల్‌లోని నెదున్‌కాడు రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో ఏఐఎన్ఆర్‌సీ పార్టీ నుంచి ఆమె ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికయ్యారు.

ఉన్నత విద్యా కమిషన్ పరిధిలోకి మెడికల్, లా కాలేజీలు రావు

- కేంద్ర విద్యా శాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ : ఉన్నత విద్యా నియంత్రణా సంస్థను ఏర్పాటు చేసేందుకు త్వరలో పార్లమెంట్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (హెచ్ఇసిఐ) బిల్లును ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అయితే, మెడికల్, లా కాలేజీలు మాత్రం ఈ పరిధిలోకి రావని చెప్పారు. హెచ్ఇసిఐకి మూడు ప్రధాన పాత్రలు వుంటాయని, అవి నియంత్రణ, అక్రిడిటేషన్, వృత్తిపరమైన ప్రమాణాలు నిర్దేశించడమని పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నిధులు అందచేయడమనేది నాల్గవ పాత్రగా చూసినా, అది హెచ్ఇసిఐ పరిధిలో వుండదని చెప్పారు. నిధులకు సంబంధించిన స్వయంప్రతిపత్తి అనేది విద్యా మంత్రిత్వ శాఖ పాలనా పరిధిలో వుంటుందన్నారు.

న్యూస్‌క్లిక్ పై సిబిఐ దాడి

- ప్రబీర్ నివాసం, కార్యాలయంలో సోదాలు
- ఎఫ్‌సిఆర్ఎ ఉల్లంఘన కింద కేసు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ పై కేంద్ర ప్రభుత్వం రోజురోజుకీ దాడిని తీవ్రతరం చేసింది. న్యూస్‌క్లిక్‌పై ఇడి, ఆదాయపు పన్ను దాడులు చేసి, దర్యాప్తు చేశాయి. న్యాయస్థానాల ముందు ఒక్క ఆరోపణను కూడా రుజువు చేయలేకపోయాయి. తరువాత ఢిల్లీ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వీరు న్యూస్‌క్లిక్ కార్యాలయంపైన, ప్రస్తుత,మాజీ సిబ్బంది ఇళ్లపైన, న్యూస్ క్లిక్‌తో సంబంధమున్న ప్రతి ఒక్కరిపైన దాడి చేశారు. ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసులు పెట్టారు. ఆ ఆరోపణలకు ఆధారాలు చూపమని న్యాయస్థానం అడిగితే బిక్కమొగం వేశారు.. తాజాగా సిబిఐ రంగం మీదికి వచ్చింది. బుధవారం సంస్థపై విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) ఉల్లంఘన ఆరోపణలు కింద కేసు నమోదు చేసింది. బుధవారం ఉదయం న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకులు ప్రబీర్ పుర్కాయస్థ నివాసం, కార్యాలయానికి చేరుకున్న సిబిఐ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ప్రబీర్ పుర్కాయస్థ, సంస్థ హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిలకు పాటియాల హౌస్ కోర్టు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించిన ఒక రోజు తరువాత సిబిఐ మరో కేసు బనాయించడం గమనార్హం. న్యూస్ క్లిక్ కు చైనా నుంచి నిధులు అందాయని,దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్ క్లిక్ కుట్ర పన్నిందని, కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఇలా అనేక ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది. చైనా నుంచి ఒక్క పైసా కూడా రాలేదని స్పష్టం చేసింది.

మీడియా సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

జైపుర్: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో మీడియా సిబ్బందితో పాటు ఎనిమిది శాఖల్లో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. నవంబర్ 25న జరిగే పోలింగ్‌కు పాత్రికేయులతో పాటు విద్యుత్తు, రవాణా, ఆరోగ్యశాఖలు సహా మొత్తం 8 శాఖల్లో ఉద్యోగులకు పోస్టల్‌బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్టు రాజస్థాన్ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ప్రవీణ్ గుప్తా తెలిపారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అంబులెన్స్ వర్కర్లు, ఇంధన శాఖలో ఎలక్ట్రీషియన్లు, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగంలో లైన్‌మెన్లు, పంప్ ఆపరేటర్లుబీ రాజస్థాన్ మిల్క్ కమిటీల్లో టర్నర్లు, రవాణా కార్పొరేషన్‌లో ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, అగ్నిమాపక సిబ్బందితో పాటు ఈ ఏడాది నుంచి మీడియా సిబ్బందికి ఈ ఏడాది నుంచి పోస్టల్‌బ్యాలెట్ అవకాశం కల్పించినట్టు తెలిపారు. మీడియా సిబ్బందిని సర్వీసు ఓటర్ల కేటగిరీలో చేర్చడం ఇదే తొలిసారి అన్నారు. ఇప్పటివరకు ఈ సదుపాయం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అధికారులకు, ఆర్మీ, పారా మిలటరీ సిబ్బందికి మాత్రమే ఉందని వివరించారు.

90 శాతం సంస్థలపై సైబర్ దాడులు

- భారీగా సొమ్ము చేసుకుంటున్న హ్యాకర్లు
- స్ప్లంక్ ఐఎన్‌సి రిపోర్ట్

న్యూఢిల్లీ : సైబర్ మోసాలు సర్వసాధారణం అయ్యాయి. గడిచిన ఏడాదిలో దాదాపు 90 శాతం సంస్థలు కూడా ఎప్పుడో ఒకప్పుడు, ఏదో విధంగా రామ్సవేర్ అటాక్స్‌కు గురైయ్యాయని స్ప్లంక్ ఐఎన్‌సి ఓ రిపోర్ట్‌లో తెలిపింది. దాడి అనంతరం ఇందులోని 83 శాతం సంస్థలు కూడా సైబర్ నేరగాళ్లకు చెల్లింపులు చేయాల్సి వచ్చిందని పేర్కొంది. కనీసం లక్ష డాలర్లు చెల్లించాయని తెలిపింది. ఈ దాడులకు అత్యధికంగా విత్త సేవల రంగంలోని 59 శాతం సంస్థలు గురైయ్యాయి. రిటైల్ రంగంలోని 59 శాతం సంస్థలు వైద్య రంగంలోని 52 శాతం సంస్థలు సైబర్ బారిన పడ్డాయి. వీటిలో 95 శాతం సంస్థలు కూడా సైబర్ ఇన్స్యూరెన్స్ లేదా థర్డ్ పార్టీ ద్వారా చెల్లింపులు చేసినట్లు స్ప్లంక్ సర్వేలో తేలినట్లు వెల్లడించింది. ఆర్థిక సవాళ్లు వివిధ రంగాలపై ప్రభావం చూపుతున్నప్పటికీ 93 శాతం సంస్థలు కూడా రాబోయే సంవత్సరంలో తమ సైబర్ సెక్యూరిటీ బడ్జెట్‌లో పెరుగుదలను ఆశిస్తున్నాయి. సైబర్ దాడుల పట్ల వైద్య, తయారీ, ఫైనాన్సియల్ సర్వీసెస్ వంటి రంగాలు ఎక్కువగా భయాలను వ్యక్తం చేశాయి. సైబర్ సెక్యూరిటీ చర్యలను పెంపొందించడానికి తమ ప్రక్రియల్లో ఆటోమేషన్‌ను విస్తృతంగా అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నాయి.

బాలసోర్ రైలు ప్రమాదం

- గుర్తు తెలియని 28 మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి

భువనేశ్వర్ : సుమారు నాలుగు క్రితం బాలసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మరణించిన 28 మంది గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలకు బుధవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మంగళవారం సాయంత్రం ప్రారంభమైన ఈ దహన ప్రక్రియ బుధవారం ఉదయం 8 గంటలకు ముగిసిందని భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సులోచన దాస్ తెలిపారు. సుమారు నాలుగు నెలలుగా భద్రపర్చబడిన మృతదేహాలు మంచుగా మారాయని, భరత్‌పూర్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్లు చెప్పారు. మృతదేహాల డిఎన్ఎను భద్రపర్చినట్లు తెలిపారు. ఒడిషాలోని బాలాసోర్ జిల్లాలో జూన్ 2న జరిగిన మూడు రైళ్ల ప్రమాదంలో 297 మంది మృతి చెందారు.

హక్కుల నేత వాహిద్ షేక్ నివాసంపై ఎన్ఐఏ దాడి

- భీతావహ వాతావరణం సృష్టించిన పోలీసులు
- దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సోదాలు

ముంబయి : ముంబయిలోని మానవ హక్కుల నేత, పాఠశాల ఉపాధ్యాయుడు వాహిద్ షేక్ నివాసంపై బుధవారం ఎన్ఐఎ అధికారులు దాడి చేసి, బీభత్సం సృష్టించారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన కేసులో బుధవారం దేశవ్యాప్తంగా సుమారు 20 ప్రాంతాల్లో ఎన్ఐఎ సోదాలు జరిపింది. ఇందులో భాగంగా ఉదయం ఐదు గంటల ప్రాంతంలో వాహిద్ నిద్రిస్తున్న సమయంలో పెద్ద సంఖ్యలో అధికారులు ఆయన నివాసానికి చేరుకున్నారు. తాము పోలీసులమని చెబుతూ తలుపులు తెరవాలని కోరారు. 2006 జూలై 11న జరిగిన వరుస పేలుళ్ల ఘటనకు సంబంధించిన కేసులో వాహిద్ ఇప్పటికే తొమ్మిది సంవత్సరాల జైలు జీవితం గడిపారు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల చట్టం న్యాయస్థానం 2015లో ఆయన్ని విడుదల చేసింది. కాగా తలుపులు తెరిచే ముందు వాహిద్ వారంట్ చూపాలనికోరగా వారు నిరాకరించారు. అనంతరం గుర్తింపు కార్డులు చూపాలంటూ ఆయన పదేపదే వారిని కోరారు. 'మొదట తాము ముంబయి పోలీసులమని వారు చెప్పారు. తర్వాత ఢిల్లీ నుండి వచ్చామని తెలిపారు. ఒకరేమో తాము యూపీ పోలీసులమని అన్నారు. పోలీసులకు సహకరిస్తానని వారికి చెప్పాను. పారదర్శకంగా వ్యవహరిస్తే ఇంటిలోకి రావచ్చని అన్నాను. లీగల్ నోటీసు ఇచ్చి సోదాలు చేసుకోవాలని సూచించాను' అని ఆ తర్వాత వాహిద్ ఫోన్‌లో చెప్పారు. వాహిద్‌ను, ఆయన భార్యా పిల్లలను ఇంటి నుండి బయటికి రాకుండా పోలీసులు చాలా సేపు నిర్బంధించారు.

ఉదయం 10 గంటలకు న్యాయవాది ఇబ్రహీం హర్బత్ అక్కడికి రాగానే తాము ఎన్ఐఏ నుండి వచ్చామని తెలిపారు. పీఎఫ్ఐకి వ్యతిరేకంగా నమోదైన ఓ కేసుకు సంబంధించి సోదాలు చేయడానికి వచ్చామని చెప్పారు. సెర్చ్ వారంట్ కోసం వాహిద్ పట్టుపట్టగా చేతిరాతతో రాసిన ఓ చిన్న కాగితాన్ని అందజేశారు. ఆ తర్వాత లిఖితపూర్వక వారంట్ కాపీ కోసం ఓ అధికారిని కార్యాలయానికి పంపారు. ఉదయం 11 గంటలకు సోదాలు ప్రారంభించారు. వాహిద్ పిల్లలు బయటకు వెళ్లేందుకు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అనుమతించారు. పీఎఫ్ఐ మాడ్యూల్స్‌ను ధ్వంసం చేసేందుకే దాడులు జరిపామని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ స్థానిక పోలీసు చెప్పారు. గత సంవత్సరం ప్రధాని నరేంద్ర మోడీ బీహార్ పర్యటనకు వచ్చినప్పుడు దానికి ఆటంకం కలిగించేందుకు కుట్ర చేశారంటూ నమోదు చేసిన కేసుకు సంబంధించి ఈ సోదాలు నిర్వహించారు. వాహిద్ నివాసం వద్ద ఆరు గంటల పాటు భీతావహ వాతావరణం సృష్టించిన పోలీసులు ఓ తలుపును ధ్వంసం చేశారు. ఇంటి వెలుపల అమర్చిన సీసీటీవీని కూడా పగలగొట్టారు.

వివరాలన్నీ తప్పనిసరిగా వెల్లడించాల్సిందే

- విద్యాసంస్థలకు యుజిసి ఆదేశం

న్యూఢిల్లీ : ఉన్నత విద్యాసంస్థల్లో పారదర్శకతను పెంచేలా, విద్యార్థులు తప్పుదోవపట్టకుండా ఉండేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు తమ వెబ్‌సైట్‌లలో తప్పనిసరిగా ఉంచాల్సిన కంటెంట్‌కు సంబంధించి ఒక చెక్ లిస్ట్‌ను విడుదల చేసింది. విద్యా సంస్థలన్నీ ఇకపై తమ వెబ్‌సైట్లలో ఫీజులు, రిఫండ్ పాలసీ, హాస్టల్ వసతులు, స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్స్, ర్యాంకింగ్స్, అక్రిడిటేషన్ వంటి వివరాలను తప్పనిసరిగా పొందుపరచాల్సిందేనని స్పష్టం చేసింది. కొన్ని విశ్వవిద్యాలయాలు తమ వెబ్‌సైట్లలో ప్రాథమిక సమాచారాన్ని కూడా పేర్కొనకపోవడం, కొన్ని వెబ్‌సైట్లు సరిగా పనిచేయకపోవడం, అప్‌డేట్ చేయకపోవడం వంటి ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్టు యూజీసీ ఛైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్ తెలిపారు.

కాలేజీలు/యూనివర్సిటీలకు సంబంధించిన ప్రాథమిక సమాచారం అందుబాటులో లేకపోతే విద్యార్థులకు చాలా అసౌకర్యంగా ఉంటుందని జగదీశ్ కుమార్ అన్నారు. అందువల్లే విద్యాసంస్థలు వెబ్‌సైట్లలో పొందుపరచాల్సిన అంశాలతో చెక్‌లిస్ట్‌ను తయారు చేసినట్టు తెలిపారు. ఈ చెక్‌లిస్ట్‌లో ఉన్నత విద్యాసంస్థలు/వర్సిటీల పేటెంట్ల వివరాలు, విదేశీ, పరిశ్రమలతో సహకారం, అంతర్గత నాణ్యత భరోసా కేంద్రం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ, హెల్ప్‌లైన్‌తో కూడిన యాంటీ ర్యాగింగ్ సెల్, సమాన అవకాశాలకు సంబంధించిన విభాగం, పూర్వ విద్యార్థుల సంఘం, అంబుడ్స్‌మన్, అనుబంధ కళాశాలలు, ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు, విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కార కమిటీ, సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విభాగం, పౌర సంబంధాల విభాగం, అప్పిలేట్ అథారిటీ తదితర వివరాలతో యూజీసీ చెక్‌లిస్ట్ రూపొందించింది.

హమాస్ పోరాటవాదులను టెర్రరిస్టులుగా పేర్కొనాలి!

బిబిసిపై బ్రిటన్ పెద్దల ఒత్తిడి

లండన్ : ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణల్లో హమాస్‌ను మిలిటెంట్లు లేదా పోరాటవాదులు అని కాకుండా టెర్రరిస్టులుగా పేర్కొనాలని బిబిసిపై బ్రిటన్ పెద్దల నుంచి ఒత్తిడి వస్తోంది. ఇక్కడ డౌనింగ్ స్ట్రీట్‌లో యూదు కమ్యూనిటీని ఉద్దేశించి ఇమ్మిగ్రేషన్ మంత్రి రాబర్ట్ జెన్‌రిక్ మాట్లాడుతూ, హమాస్ అల్ అక్సా ఆపరేషన్‌ను ఖండించారు. ఈనాడు అక్కడ ఏం జరుగుతోందో యావత్ ప్రపంచం చూస్తోంది. అయితే మీడియాలో వస్తున్నట్లుగా వారు మిలిటెంట్లు లేదా పోరాటవాదులు కాదు, వారు టెర్రరిస్టులు, హంతకులు, ఆటవికులు అని శివాలెత్తారు. బిబిసి లేదా మనం టెలివిజన్ తెరపై చూస్తున్న మరెవరైనా సరే వారిని టెర్రరిస్టులుగానే సంబోధించాలన్నారు. బిబిసి తన మార్గదర్శకాలను మార్చుకోవాలని కూడా సలహా ఇచ్చారు. తొలుత యూదు గ్రూపులు సాంస్కృతిక శాఖ మంత్రి లూసీ ఫ్రాజర్‌ను కలసి హమాస్ పోరాటవాదులను ఉగ్రవాదులుగా బిబిసి పేర్కొనాలని కోరారు. ప్రస్తుతానికైతే, బిబిసి దీనికి అంగీకరించ లేదు. ఉగ్రవాదులు అనే పదాలను రాజకీయ నాయకులు పేర్కొనడం వేరు, ఒక వార్తా సంస్థగా తాము అలా ఏకపక్షంగా ముద్ర వేయలేం. ఆ సంస్థ కార్యకలాపాలను బట్టే మిలిటెంట్లు లేదా ఫైటర్లు అని పేర్కొనడం సముచితంగా ఉంటుందని బిబిసి అధికారులు తెలిపారు. 2019లో చివరిసారిగా బిబిసి తన సంపాదకీయ మార్గదర్శకాలను ఆధునీకరించింది.

ఐక్యరాజ్య సమితి షెల్టర్లలో తల దాచుకున్న 18వేల మంది పాలస్తీనియన్లు

గాజా : దాదాపు 23లక్షల మంది ప్రజలు నివసించే అతిచిన్న గాజా ప్రాంతంపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు విరుచుకుపడుతుండడంతో బుధవారం 18వేల మందికి పైగా పాలస్తీనియన్లు ఐక్యరాజ్య సమితి షెల్టర్లలో తల దాచుకున్నారు. గాజాను ఇజ్రాయిల్ అష్ట దిగ్బంధనం చేయడంతో లోపల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పౌర భవనాలు, పాఠశాలలు, మసీదులపై దాడులతో పాటూ పలు చోట్ల పాలస్తీనియన్లు, సాయుధ ఇజ్రాయిల్ బలగాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి.

గత 16ఏళ్ళ నుండి ఇజ్రాయిల్ దారుణమైన దాడులకు కేంద్రంగా మారిన గాజా నుండి తప్పించుకోవడానికి పాలస్తీనియన్లకు వేరే దారి లేకుండా పోయింది. సురక్షిత ప్రాంతాలుగా భావించబడే ఐక్యరాజ్య సమితి ఆశ్రయాలు కూడా తాజా పోరాటంలో దాడులకు లక్ష్యాలుగా మారుతున్నాయి. ఆదివారం నాటి దాడిలో తమ ఆశ్రయ కేంద్రం ఒకటి నేరుగా దాడికి గురైందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఆ మరుసటిరోజు ఆశ్రయ కేంద్రాలుగా ఉపయోగిస్తున్న ఐదు పాఠశాలల భవనాలు దాడులకు దెబ్బతిన్నాయి. ఎంతమంది మరణించారో వివరాలు అందలేదు. గాజాను పూర్తిగా దిగ్బంధించామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ తెలిపారు. అయితే ఆహారం, విద్యుత్, నీరు, ఇంధనం వంటి సరఫరాలను ఆపివేయడం వల్ల లోపల వున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషనర్ వోల్కర్ తుర్క్ హెచ్చరించారు. గాజాలో పరిస్థితులు చూస్తుంటే ఉత్తర ఐర్లాండ్‌ను పూర్తిగా దిగ్బంధించాలంటూ బ్రిటీష్ ఆదేశించిన రోజులు గుర్తుకువస్తున్నాయని మార్క్ సెడాన్ అనే రచయిత వ్యాఖ్యానించారు.

అంతకంతకూ మాంద్యంలోకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

- హెచ్చరించిన ఐఎంఎఫ్

న్యూయార్క్ : అధిక వడ్డీ రేట్లు, ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ విభేదాలు వీటన్నింటి ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతకంతకు మాంద్యంలోకి జారుతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. 2024లో అంతర్జాతీయ ఆర్థిక వృద్ధిరేటు 2.9శాతానికి పరిమితం అవుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ ఏడాది ఇది మూడు శాతంగా వుంటుందని భావించింది. 2022లో 3.5శాతగా వున్న వృద్ధిరేటు అంచనాలు ఈ ఏడాదికి 3శాతానికి తగ్గాయి. అయితే ఈ ఏడాది జులైలోని అంచనాలకు ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదు.

2020లో ప్రపంచవ్యాప్తంగా సంభవించిన కోవిడ్ మహమ్మారితో మొత్తంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఛిద్రమైందని, దాన్నుండి ఇంకా పూర్తిగా కోలుకోవాల్సి వుండగానే ఈ ఎదురు దెబ్బలు తగులుతున్నాయని పేర్కొంది. కరోనాకు ముందుకాలంతో పోలిస్తే, 2020 నుండి కరోనా, ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో సహా పలు ఎదురు దెబ్బలతో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి 3.7 లక్షల కోట్ల యూరోల మేరకు కుదించుకుపోయిందని ఐఎంఎఫ్ పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కుంటుతోందని ఐఎంఎఫ్ ముఖ్య ఆర్థికవేత్త పియర్రె ఆలీవర్ ఈ వారంలో హెచ్చరించారు. మొరాకోలోని మరకేష్ నగరంలో ఈ వారంలో ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సమావేశాలకు ముందు ఆయన విలేకర్లతో మాట్లాడారు.

ఇదిలావుండగా, చైనా ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది 5శాతం పెరుగుతుందని అంచనా వేశారు. వచ్చే ఏడాదికి ఇది 4.2శాతమే వుంటుందని భావిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది 2.1శాతం వృద్ధి చెందుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. వచ్చే ఏడాదికి ఇది 1.5శాతంగానే వుంటుందని పేర్కొంది.

పఠాన్‌కోట్ దాడి సూత్రధారి షాహిద్ లతీఫ్ హత్య



కరాచీ : భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ లతీఫ్ పాకిస్థాన్‌లో ముష్కరుల చేతిలో హతమయ్యాడు. 2016 పఠాన్‌కోట్ దాడికి సూత్రధారి అయిన జైషే మహ్మద్ ఉగ్రవాది షాహిద్ లతీఫ్‌ని పాకిస్తాన్‌లో సియాల్‌కోట్‌లోని మసీదులో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపినట్లు స్థానిక వార్త సంస్థలు తెలిపాయి. ఉగ్రవాది లతీఫ్ అలియాస్ బిలాల్, అతని ఇద్దరు సహచరులు కూడా తుపాకీ కాల్పుల్లో మృతి చెందారు. లతీఫ్ 1993లో కాశ్మీర్‌లోకి లోయలోకి చొరబడ్డాడు. ఒక సంవత్సరం తర్వాత అరెస్టయ్యాడు. జైష్ ఇ మహ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌తో కలిసి 2010 వరకు జమ్మూ జైలులో ఉన్నాడని అధికారులు తెలిపారు. 2010లో యుపిఎ ప్రభుత్వం సత్ప్రవర్తన కారణంగా విడుదల చేసిన 25 మంది ఉగ్రవాదుల్లో లతీఫ్ కూడా ఉన్నారు. 2016 జనవరి 2 పఠాన్‌కోట్ వైమానికస్థావరంపై దాడి కేసులో లతీఫ్ ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. జైష్ ఇ మహ్మద్ గ్రూపుకు చెందిన నలుగురు ఉగ్రవాదులు పఠాన్‌కోట్ వైమానక స్థావరంలోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఏడుగురు ఐఎఫ్ సిబ్బంది మృతి చెందారు.

హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులను సుప్రీంకోర్టు కొలీజియం పరిగణలోకి తీసుకుంది. అన్ని విషయాల పరిశీలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తిగా నియామకానికి తగినవారని భావించింది.

కిరణ్మయి మండవ

కిరణ్మయి మండవ పేరును కొలిజియం న్యాయమూర్తులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కిరణ్మయి మండవ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకానికి తగినవారని భావించారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలన అనంతరం అన్నింటినీ దష్టిలో ఉంచుకుని కొలీజియం కిరణ్మయి పేరును పరిగణలోకి తీసుకుంది.

సుమతి జగడం

సుమతి జగడం ఫైల్ పై కొన్ని ప్రతికూల ఇన్‌పుట్‌లు ఉన్నా భారత ప్రభుత్వం అంచనాను దష్టిలో ఉంచుకుని షెడ్యూల్డ్ కులాల వర్గానికి చెందిన మహిళ అయిన ఈమెను హైకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు కొలీజియం నిర్ణయం తీసుకుంది.

న్యాపతి విజయ్

కొలీజియం న్యాయమూర్తులు నలుగురు న్యాపతి విజయ్ ను హైకోర్టు న్యాయమూర్తిగా నియమించేందుకు అంగీకరించారు. అయితే జస్టిస్ జేకే మహేశ్వరి ఎటువంటి అభిప్రాయం ఇవ్వలేదు.

మీకోసం

తేనె శుభ్రంగా నిల్వ ఉండాలంటే.. మంచి సీసాలో పోసి అందులో రెండు, మూడు లవంగాలు వెయ్యాలి.

జీవన సౌరభం

ప్రతి అవకాశంలోనూ కొన్ని అడ్డంకులు, ప్రతి అడ్డంకి వెనుకా కొన్ని అవకాశాలు ఉంటాయి.

స్నేహం

విజయ్ చదువుతున్న ఎనిమిదో తరగతిలోకి కొత్తగా ప్రవేశం పొందాడు కార్తీక్. స్థూలకాయంతో ఉన్న కార్తీక్‌ని చూసి విద్యార్థులందరూ గేలి చేసేవారు, ఆట పట్టించే వారు. అయినా కార్తీక్ ఏమీ అనే వాడు కాదు. కార్తీక్ పక్కనే విజయ్ కూర్చొనేవాడు. కొన్ని రోజుల్లోనే వారిద్దరికీ మంచి స్నేహం కుదిరింది. క్లాసులో పిల్లలందరూ కార్తీక్‌ను అలా గేలి చేస్తుంటే విజయ్ చాలా బాధపడేవాడు.

ఓ రోజు లంచ్ టైంలో 'కార్తీక్ నిన్ను అందరూ మారు పేరుతో పిలుస్తుంటే నీకు బాధ అనిపించడం లేదా' అని అడిగాడు. దానికి కార్తీక్ 'బాధ ఎందుకు? నేను లావుగా ఉన్నాను కాబట్టే వారు అలా అంటున్నారు. వారు అంటున్నారని నేను కూడా ఎదురుతిరిగితే స్నేహం ఎలా కుదురుతుంది? స్నేహితుల మధ్య కోపాలు ఉండకూడదు. నిదానంగా వారే అర్థం చేసుకుంటారులే' అని సమాధానం చెప్పాడు. ఆ మాటలకు విజయ్ ఆశ్చర్యపోయాడు.

ఆ రోజు విజయ్ పుట్టిన రోజు అందరికీ చాక్లెట్స్ పంచుతూ ఉంటే ముగ్గురికి తక్కువ వచ్చాయి. అప్పుడు కార్తీక్, విజయ్ దగ్గరకు వచ్చి 'నువ్వు నాకు ఇచ్చిన చాక్లెట్స్ తీసుకో. వాళ్ళకు పంచు' అని తిరిగి ఇచ్చేశాడు. ఆ చాక్లెట్లంటే కార్తీక్‌కి చాలా ఇష్టం. అందరిముందూ తాను అవమాన పడకూడదనుకుని అలా చేశాడని విజయ్ గ్రహించాడు. అతని మంచి మనసుకు గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా తన స్నేహితుని గొప్పతనం గురించి తోటి విద్యార్థులకు కూడా చెప్పాడు. 'చూశారా ఫ్రెండ్స్, కార్తీక్ మంచి మనసు.. ఎప్పుడూ ఎవరూ బాధపడకూడదని అనుకుంటాడు. అటువంటి వాడిని మీరు రోజూ గేలి చేస్తున్నారు. వీడు మన స్నేహితుడు. మనం అందరం కలిసి ఉండాలి. చక్కగా పేర్లతో పిలుచుకోవాలి' అన్నాడు. విజయ్ మాటలకు అందరూ తల వంచుకున్నారు 'సారీ కార్తీక్' అన్నారు. కార్తీక్ కళ్ళల్లోంచి ఆనందభాష్పాలు రాలాయి. ఆ రోజు నుంచి అందరూ కార్తీక్‌తో స్నేహంగా ఉన్నారు.

– కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

జత చేయండి

పిల్లలూ, ఇక్కడ నలుగురు స్నేహితులు ఉన్నారు కదా! వారు ఎంతో ఇష్టపడి కొనుక్కున్న ఐస్‌క్రీముల దగ్గరికి వెళ్లే దారి మర్చిపోయారు. మీరు కాస్త చూపించండి.

నేను గీసిన బొమ్మ

మల్లిశెట్టి సాయిప్రణవి,
3వ తరగతి,
కుమార్ సిబిఎస్ఇ స్కూలు,
నూజివీడు,
ఏలూరుజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పరిహారంతో గౌరవానికి వెలకట్టలేరు!

అత్యంత కర్కశంగా సామూహిక అత్యాచారం.. మైనర్, గర్భిణీ అని చూడలేదు. ముళ్లపొదల్లో ఈడ్చుకెళ్లారు. చర్మం చీలి, రక్తంతో పాటు మాంసం వ్రేలాడుతోంది. అయినా వదల్లేదు. మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. ప్రతిఘటించే శక్తి లేదు. చిమ్మ చీకట్లో తమపై దాడి చేస్తున్న ముఖాలను చూసే వీలు లేని ఆ అర్ధరాత్రి సమయంలో దాడికి గురౌతున్న బాధితులందరికీ హాహాకారాలు, ఏడ్పులు మాత్రమే వినిపిస్తున్నాయి. ఇంత తీవ్ర నేరం.. ఘోర తప్పిదం జరిగితే, అసలు ఆ సంఘటనే జరగలేదని బుకాయించారు పాలకులు. అన్నీ అబద్దాలే చెబుతున్నారని ఆరోపించారు. దాడి ఘటన వెలుగులోకి వచ్చేసరికి రెండు వారాల టైం పట్టింది. నిందితులపై కేసు నమోదు చేయడానికి నెలల సమయం వేచి చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, 31 ఏళ్ల తరువాత, ఆ నేరం రుజువై బాధితులకు పరిహారం అందేలా తీర్పు వచ్చింది. తమిళనాడు వాచాతి మహిళల కేసులో గత నెల సెప్టెంబరు 29న తీర్పు వచ్చింది. మహిళలపై జరిగిన దారుణం, బాధితుల పోరాటం, తాజా తీర్పుపై ఇప్పుడు చర్చ నడుస్తోంది.

బాధితులను లారీలో తీసుకెళ్లిన మార్గం ఇదే..

రక్తం, కిరోసిన్ పోసిన బావి..

తమిళనాడు, వాచాతి గ్రామం.. 1992 జూన్ 20 అర్ధరాత్రి సమయం.. యూనిఫాం వేసుకున్న వందలాది మంది వ్యక్తులు గ్రామంపై విరుచుకుపడ్డారు. కనిపించిన వారిని కనిపించినట్లు కొట్టారు. ఇళ్లల్లో సామాను ధ్వంసం చేశారు. ముసలివారు, పిల్లలు అని చూడలేదు. ఎక్కడపడితే అక్కడ కొట్టుకుంటూ రోడ్డు మీదకు ఈడ్చారు. రక్తం వచ్చేలా కర్రలతో కొట్టుకుంటూ పురుషులను జీపుల్లోకి ఎక్కించారు. పశువులను ఎక్కించినట్లు కొట్టుకుంటూ, దూషిస్తూ జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి మహిళలను లారీలు ఎక్కించారు. వారిలో ఓ 18 మందిపై ఆ మూక సామూహిక అత్యాచారానికి తెగబడింది. అందులో 13 ఏళ్ల బాలిక, నిండు గర్భిణీ కూడా ఉన్నారు.

వారు చేసిన నేరం ఏమిటి?

తమిళనాడులో మలయాళీ ఆదివాసీ తెగ నివసించే గ్రామం వాచాతి. ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెట్టిన ఎర్రచందనం స్మగ్లర్ వీరప్పన్‌కు ఆ గ్రామంతో సంబంధాలున్నాయని, గ్రామస్తులు కూడా స్మగ్లింగ్‌లో భాగమయ్యారని అటవీశాఖ, రెవిన్యూశాఖ గ్రామ ప్రజలపై ఆరోపణలు చేశాయి. ఇదే విషయంపై ఆ రోజు ఉదయం పూట గ్రామంలో పోలీసులకు, గ్రామపెద్దలకు మధ్య చర్చలు కూడా నడిచాయి. విచారణ చేస్తామని, ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సిందేనని పోలీసులు హెచ్చరిస్తున్నప్పుడు మూగ, చెవిటి బాధితుడైన ఓ పెద్దాయన విషయం అర్థంకాక నిర్లిప్తంగా ఉన్నాడు. అతని ధోరణి నచ్చని ఓ పోలీసు ఆ వృద్ధుడి చెంపపై గట్టిగా కొట్టాడు. ఊహించని ఆ పరిణామంతో ఆ పెద్దాయన నేల మీద పడిపోయాడు. దీంతో గుమిగూడి వున్న జనానికి, పోలీసులకు మధ్య అప్పుడు స్వల్ప ఘర్షణ జరిగింది. ఆ రోజు రాత్రే పోలీసులు గ్రామంపై విరుచుకుపడ్డారు. దారుణానికి ఒడిగట్టారు.

భయంకర గతాన్ని ధరతో వెలకట్టలేరు..

'ఆ రోజు రాత్రంతా వాళ్లు మా ఇళ్లపై దాడి చేస్తూనే ఉన్నారు. చాలామంది తలో దిక్కు పారిపోయారు. కొంతమంది అడవిలోకి వెళ్లి దాక్కున్నారు. చాలా ఘోరంగా మాపై అత్యాచారం చేశారు. ఆ తరువాత మమ్మల్ని లారీల వద్దకు ఈడ్చుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీసులో పెట్టి మళ్లీ మాపై దాడి చేశారు. పసిపిల్లకు దాహంగా ఉందని ఒకామె నీళ్లు అడిగితే ఓ పోలీసాయన మూత్రం పోసి ఇచ్చాడు. ఆకలిగా ఉందని అడిగితే వాళ్లు తినేసిన ఎంగిలి బొక్కలు తినమన్నారు. మా కళ్ల ముందే గ్రామపెద్దను కర్రలతో కొట్టి చంపారు. ఆ రాత్రి మేము ఒకరికొకరం కలుసుకోకుండా చేశారు' అంటూ పద్మ (పేరు మారింది) ఉబికివస్తున్న కన్నీళ్లను ఆపుకుంటూ చేదు గతాన్ని గుర్తు చేసుకుంది. దాడికి గురైనప్పుడు ఆమె వయసు 17. 'ఇన్నేళ్ల తరువాత వెలువడిన ఈ తీర్పు, ప్రకటించిన పరిహారం సొమ్ముతో మేము కోల్పోయిన సంతోషకరమైన గౌరవప్రదమైన జీవితంతో వెలకట్టలేరు' అంటూ ఆమె గద్గద స్వరంతో మాట్లాడుతోంది.

'రెండు వారాలు పాటు మమ్మల్ని అక్కడే బంధించారు. ఆకలి వేసినప్పుడు వాళ్లు తినగా నేలపై ఉమ్మి వేసిన ఆహారాన్ని తినమనేవారు. మోకులు కట్టిన గంధపు చెక్కల ముందు మోకాళ్లపై కూర్చోబెట్టి బలవంతంగా ఫొటోలు తీశారు. జడ్జి ముందు నోరు తెరవొద్దని బెదిరించారు' అంటూ ఆనాటి భయంకర రోజులను గుర్తుచేసుకుంది మరో బాధిత. దాడికి గురైనప్పుడు ఆమె వయసు 15.

ఆరోజు బాధితులతో పాటు మరో 90 మంది మహిళలను, 28 మంది పిల్లలను బంధించారు. జైల్లోనే ఒకామె ప్రసవించింది. 'అప్పుడు పోలీసులు కొట్టిన దెబ్బలకు నరాలు బలహీనపడి నా రక్తం ఇప్పటికీ గడ్డకుండా ఉంటోంది. మాకు ఏం జరుగుతుందో తెలియకుండా రోజుల తరబడి భయంకరమైన రోజులు గడిపాం' అంటోంది 70 ఏళ్ల వృద్ధురాలు.

బావిలో రక్తం, కిరోసిన్ పోశారు

'సంఘటన జరిగిన కొన్ని రోజులకు నేను గ్రామానికి వెళ్లాను. గ్రామమంతా ఎడారిలాగా అనిపించింది. ఎవ్వరూ కనపడలేదు. రాత్రుళ్లు శ్మశానంలో ఉన్నాననిపించేది. ఇది కొండ చివర ఉన్న చాలా చిన్న గ్రామం. అలాగని జనాభా తక్కువేమీ కాదు. 186 ఇళ్లు, 600 జనాభా ఉండేది. సౌకర్యాలు లేక అభివృద్ధికి నోచుకోలేదు. ఆ రోజు నేను గ్రామంలో చూసిన దృశ్యాలు ఇప్పటికీ నా కళ్ల ముందే ఉన్నాయి. ఇళ్లన్నీ కూలిపోయాయి. పైకప్పులు కిందకు చొచ్చుకుపోయాయి. చిరిగిన దుస్తులు, విరిగిన పాత్రలు, ధ్వంసం చేసిన ధాన్యం గిడ్డంగులు, గాజుపెంకులు, కిరోసిన్‌తో నిండిన బియ్యం బస్తాలు ... ఇలా ఎక్కడ చూసినా ఇవే కనిపించాయి. ఇంకా ఊరందరికీ తాగు నీరు అందించే బావి రక్తం, కిరోసిన్, నూనె, జంతువుల అవశేషాలతో నిండిపోయింది' అంటూ ఆనాటి దారుణ ఘటనను గుర్తు చేసుకున్నారు స్థానిక సిపిఎం సభ్యులు.

ఈ మూడు దశాబ్దాలు సిపిఎం, తమిళనాడు ట్రైబల్ అసోసియేషన్ (టిఎన్‌టిఎ) బాధితులకు అండగా నిలిచాయి. ప్రతి విచారణకు హాజరవ్వడమే కాక, నిరక్షరాస్యులైన బాధితులకు దిశానిర్దేశం చేస్తూ వచ్చాయి.

'పోలీసులు గ్రామస్తుల ఇళ్లల్లో జొరబడినప్పుడు వారు ఆరోపించినట్లు అక్కడ గంధపు చెక్కలు కనపించలేదు. ఆ రోజు ఉదయం గ్రామంలో జరిగిన చిన్న ఘర్షణకు ప్రతీకారంగానే ఇంతటి అమానుషానికి పాల్పడ్డారు. పాలకులు, అటవీ అధికారులు కుమ్మక్కై, గంధపు చెక్కల స్మగ్లర్లతో చేతులు కలిపారు. రాత్రికి రాత్రే టన్నుల కొద్దీ దుంగలను నరికించేసి, నేరం వాచాతి గ్రామస్తులపైకి నెట్టారు' అని అప్పట్లో సిపిఎం జిల్లా కోర్డినేటర్‌గా ఉన్న ఢిల్లీబాబు ఆనాటి సంఘటనను వివరించారు.

బాధిత మహిళలతో మాట్లాడుతున్న నాయకులు

తీర్పులో ఏం చెప్పారంటే..

మొత్తం 269 నిందితుల్లో జీవించి ఉన్న 215 మంది నిందితులకు 2011లో ట్రయల్ కోర్టు 1 నుండి 10 ఏళ్ల శిక్ష ఖరారు చేసింది. దీనిపై నిందితులు మద్రాసు హైకోర్టుకు అపీలు చేశారు. 12 ఏళ్ల తరువాత దీనిపై మద్రాసు హైకోర్టు తీర్పు ఇచ్చింది. బాధితులు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. పరిహారం సొమ్ములో సగభాగాన్ని నిందితుల నుండి వసూలు చేయాలని చెప్పింది.

బాలకృష్ణ నటన వైవిధ్యంగా ఉంటుంది

భగవంత్ కేసరిలో నటుడు బాలకృష్ణ నటన వైవిధ్యంగా ఉంటుందని ఫైట్ మాస్టర్ వెంకట్ వెల్లడించారు. దసరా కానుకగా ఈనెల 19న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ఈ సినిమా ఆద్యంతం వైవిధ్యభరితంగా రూపుదిద్దుకుంటోంది. దర్శకుడు అనిల్ రావిపూడి ఈ కథని రాయడం మొదలుపెట్టినప్పుడే బాలకృష్ణను కొత్తగా చూపించాలని అనుకున్నారు. నాకు చెప్పినప్పుడు కూడా గత సినిమాలకూ, ఈ సినిమాకు తేడా ఉండాలని చెప్పారు. బాలకృష్ణను కొత్తగా చూపించాలని ఆయన మనసులో బలంగా ఉంది. ఫస్ట్ హాఫ్‌లో ఒక స్టైల్ యాక్షన్, సెకండ్ హాఫ్‌లో మరో స్టైల్ యాక్షన్ ఉంటుంది. హాలీవుడ్ స్టైల్‌లో చాలా నేచురల్‌గా యాక్షన్‌ని డిజైన్ చేయడం జరిగింది. ఇందులో ఎక్కువ కట్స్‌ని ప్లాన్ చేసుకోలేదు. స్లో మోషన్ షాట్స్‌ని తగ్గించేశాం. 24 ఫ్రేమ్స్‌లో ఆయన యాక్షన్ చేస్తే ఎలా వుంటుందో దాన్నే చేశాం' అని వివరించారు.

నిర్మాత కార్యాలయంలో ఐటీ సోదాలు

సినీ నిర్మాత అభిషేక్ అగర్వాల్ కార్యాలయంలో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. లావాదేవీలు, పన్ను చెల్లింపుల రికార్డులను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి పాన్ ఇండియా స్థాయి చిత్రాలను అభిషేక్ నిర్మించిన విషయం తెలిసిందే. విడుదలకు సిద్ధంగా ఉన్న రవితేజ టైగర్ నాగేశ్వరరావు చిత్రానికి కూడా అభిషేక్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 20న 'టైగర్ నాగేశ్వరరావు' విడుదల కానుంది.

డబ్బింగ్‌లో భారతీయుడు-2

కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'భారతీయుడు 2'. ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కిస్తున్నారు. చిత్రబృందం. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన డబ్బింగ్‌ను చెన్నైలో కమల్‌హాసన్ ప్రారంభించారు. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

'భారతీయుడు' సినిమాకి సీక్వెల్‌గా రూపొందుతున్న చిత్రమిది. కాజల్, రకుల్ ప్రీత్ సింగ్, సముద్రఖని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది.

గాజాలో ఏకైక పవర్ ప్లాంట్ షట్‌డౌన్

- భూతల దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయిల్
- 1,055కు పెరిగిన పాలస్తీనా మృతుల సంఖ్య
- ఆరోగ్య విపత్తు తలెత్తే ప్రమాదముంది: అంతర్జాతీయ సంస్థల హెచ్చరిక



గాజా : అమెరికా, ఇతర పశ్చిమ దేశాల అండ చూసుకుని ఇజ్రాయిల్ అంతకంతకూ రెచ్చిపోతోంది. గాజా దిగ్బంధనంలో భాగంగా అక్కడి ఏకైక విద్యుదుత్పత్తి కేంద్రాన్ని షట్‌డౌన్ చేసింది. వైమానిక దాడులను ఉధృతం చేసిన నెతన్యాహు ప్రభుత్వం ఇప్పుడు భూతల దాడులకు సిద్ధమవుతోంది. గాజాలో రెండు వారాలకు సరిపడా ఆహారం, ఇంధనం మాత్రమే ఉన్నాయని పాలస్తీనా అధికారులు చెప్పారు. శనివారం నుంచి ఇజ్రాయిల్ సాగిస్తున్న ఉగ్ర దాడుల్లో ఇంతవరకు 1,055 మంది పాలస్తీనీయులు చనిపోయారు. మరో 5వేల మందికిపైగా గాయపడ్డారు. హమాస్ సాయుధ పోరాట గ్రూపు జరిపిన ప్రతిఘటనా దాడుల్లో 1200 మంది ఇజ్రాయిల్‌లో చనిపోయినట్లు ఇజ్రాయిలీ ఆర్మీ తెలిపింది. ఇజ్రాయిల్ బలగాలు బుధవారం 1500 మంది హమాస్ మిలిటెంట్లను చంపినట్లు ఆ దేశ ఆర్మీ తెలిపింది. గాజాలో 3000 నివాస ప్రాంతాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపింది. 1,80,000 మంది స్కూళ్లలో తలదాచుకుంటున్నారు. గాజా చుట్టు పక్కల ప్రాంతాలను తిరిగి తమ అధీనంలోకి తెచ్చుకున్నట్లు ఇజ్రాయిల్ తెలిపింది.

దురాక్రమణదారు ఎవరు?

ఇజ్రాయిల్, హమాస్ దాడులు, ప్రతి దాడుల్లో హమాస్‌ను ఉగ్రవాద సంస్థగాను, ఇజ్రాయిల్‌ను ఉగ్రవాద బాధితురాలిగాను అమెరికా, యూరప్ ఇతర పశ్చిమ దేశాలు చిత్రించడం పట్ల సర్వత్రా విమర్శలొస్తున్నాయి. ఇజ్రాయిల్ ఓ దురాక్రమణ దారు అని, అది అంచెలంచెలుగా పాలస్తీనా భూ భాగాలను కబళించి, పాలస్తీనీయులను ఇళ్లనుంచి తరిమేసి, వారి కదలికలను అడ్డుకుంటున్నదని అరబ్ దేశాలు పేర్కొన్నాయి. ఇజ్రాయిల్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఐరాస భద్రతా మండలిలో తీర్మానం వచ్చినప్పుడల్లా అమెరికా దానిని వీటో చేస్తూ వచ్చిందని , పశ్చిమ దేశాల అండతోనే ఇజ్రాయిల్ ఇలా పేట్రేగిపోతోందని ఇరాన్ పేర్కొంది.

రోహిత్ కెప్టెన్సీ ఇన్నింగ్స్...

- సెంచరీతోపాటు అత్యధిక సిక్సర్లు హిట్‌మన్ సొంతం
- బుమ్రాకు నాలుగు వికెట్లు
- ఆఫ్ఘనిస్తాన్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

రోహిత్‌ను అభినందిస్తున్న కోహ్లి

న్యూఢిల్లీ: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. అరుణ్‌జైట్లీ మైదానంలో బుధవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన రోహిత్ శర్మ తొలిగా బౌలింగ్ ఎంచుకోగా.. ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో భారత్ 35ఓవర్లలో కేవలం 2వికెట్లు కోల్పోయి 273పరుగులు చేసి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్ఘన్ జట్టులో కెప్టెన్ షాహిదీ(80), అజ్మతుల్లా(62) అర్ధసెంచరీలు నమోదు చేయగా.. భారతజట్టులో కెప్టెన్ రోహిత్ శర్మ(132) హవా నడిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లి(55నాటౌట్) టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఆఫ్ఘన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆఫ్ఘన్ జట్టు 63 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో అజ్మతుల్లాతో కలిసి 4వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. షాహిది 88 బంతుల్లో 8ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 89 పరుగులు చేసి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అజ్మతుల్లా 69బంతుల్లో 62పరుగులు చేశాడు. అతడి స్కోరులో 2 ఫోర్లు, 4 సిక్సర్లున్నాయి. చివర్లో నబీ(19), రషీద్ ఖాన్(16), ముజీబ్(10) ఇలా వచ్చి అలా వెళ్లారు. బుమ్రాకు నాలుగు, హార్దిక్‌కు రెండు, కుల్దీప్, శార్దూల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

రోహిత్ రికార్డుల మోత..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతో వన్డే ప్రపంచకప్‌లో మూడు రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా తరఫున తక్కువ బంతుల్లో సెంచరీ చేయడంతోపాటు, అత్యధిక సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే ఓవరాల్‌కే వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన తొలి బ్యాటర్‌గానూ రోహిత్ నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 63 బంతుల్లోనే సెంచరీ కొట్టిన రోహిత్.. ప్రపంచకప్‌లో ఏడో శతకం కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్(6 సెంచరీలు) రికార్డును అధిగమించాడు. సచిన్ 44 ఇన్నింగ్స్‌లో 6 సెంచరీలు చేయగా.. రోహిత్ శర్మ కేవలం 19 ఇన్నింగ్స్‌లోనే 7సార్లు శతకాలు బాదాడు. ఇక భారత్ తరఫున వన్డే ప్రపంచకప్‌లో వేగవంతమైన సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా కూడా రోహిత్ నిలిచాడు. రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేయగా.. అంతకుముందు కపిల్ దేవ్ 72 బంతుల్లో సెంచరీ ఫీట్‌ను తుడిచేశాడు. అలాగే మూడుఫార్మాట్‌లలో కలిపి 551 సిక్సర్లు కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(550సిక్సర్లు) రికార్డును తుడిచేశాడు.

కట్టడి చేసిన బుమ్రా

బ్యాటర్ల స్వర్గధామైన అరుణ్‌జైట్లీ మైదానంలో ఆఫ్ఘనిస్తాన్ జట్టును కట్టడి చేయడంలో బుమ్రా సఫలీకృతుడయ్యాడు. తొలి మూడు వికెట్లను ఆఫ్ఘన్ 63పరుగులకే కోల్పోయినా..4వ వికెట్‌కు కెప్టెన్ షాహిదీ(80), అజ్మతుల్లా(62) కలిసి 121పరుగులు జతచేశారు. దీంతో ఆ జట్టు భారీస్కోర్ చేసేలా కనిపించింది. ఆ దశలో బుమ్రా ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్లను కట్టడి చేశాడు. తొలుత జద్రాన్ వికెట్‌ను తీసిన బుమ్రా.. చివర్లో నబీ, ముజీబుర్, రషీద్‌లను పెవీలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి ఆఫ్ఘన్ జోరుకు కళ్లెం వేశాడు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 9 ఓవర్లలో ఒక్క వికెట్ తీయకపోగా.. 76పరుగులు ఇచ్చాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోహిత్ శర్మకు లభించింది.

స్కోర్‌బోర్డు..

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)శార్దూల్ (బి)హార్దిక్ 21, జద్రాన్ (సి)రాహుల్ (బి)బుమ్రా 22, రహమత్ (ఎల్‌బి)శార్దూల్ 16, షాహిదీ (ఎల్‌బి)కుల్దీప్ 80, అజ్మతుల్లా (బి)హార్దిక్ 62, నబీ (ఎల్‌బి)బుమ్రా 19, నజీబుల్లా (సి)కోహ్లి (బి)బుమ్రా 2, రషీద్ (సి)కుల్దీప్ (బి)బుమ్రా 16, ముజీబ్ (నాటౌట్) 10, నవీన్-ఉల్-హక్ (నాటౌట్) 9, అదనం 15. (50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 272పరుగులు. **వికెట్ల పతనం:** 1/32, 2/53, 3/63, 4/184, 5/225, 6/229, 7/235, 8/261 **బౌలింగ్:** బుమ్రా 10-0-39-4, సిరాజ్ 9-0-76-0, హార్దిక్ 7-0-43-2, శార్దూల్ 6-0-31-1, కుల్దీప్ 10-0-40-1, జడేజా 8-0-38-0

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (బి)రషీద్ ఖాన్ 131, ఇషాన్ కిషన్ (సి)జద్రాన్ (బి)రషీద్ ఖాన్ 47, విరాట్ కోహ్లి (నాటౌట్) 55, శ్రేయస్ (నాటౌట్) 25, అదనం 15. (35ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 273పరుగులు. **వికెట్ల పతనం:** 1/156, 2/205 **బౌలింగ్:** ఫరూఖీ 6-0-50-0, ముజీబ్ 8-0-64-0, నవీన్-ఉల్-హక్ 5-0-31-0, అజ్మతుల్లా 4-0-34-0, మహ్మద్ నబీ 4-0-32-0, రషీద్ ఖాన్ 8-0-37-2.

వన్డే ప్రపంచకప్‌లో నేడు
దక్షిణాఫ్రికా × ఆస్ట్రేలియా
(వేదిక: లక్నో; మ.2.00గం॥లకు)

మరిన్ని పతకాలు సాధించాలి

కోచ్ గోపీచంద్ ఆశాభావం

హైదరాబాద్: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తెలుగు రాష్ట్ర షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్ రాయ్, సాత్విక్ సాయి రాజ్ రంకిరెడ్డికి పుల్లెల గోపీచంద్ అకాడమీలో ఘన స్వాగతం లభించింది. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని అధికారులు, తోటి షట్లర్లు పూల దండలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కోచ్ గోపీచంద్ మాట్లాడుతూ.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్-సాత్విక్ టాప్-1కు చేరుకోవడం చిరస్మరణీయమని, సింగిల్స్‌లో ప్రణయ్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడని కొనియాడారు. ఇక ఆసియా క్రీడల పురుషుల డబుల్స్‌లో సాత్విక్.. చిరాగ్ శెట్టితో కలిసి స్వర్ణ పతకం సాధించగా.. టీమ్ విభాగంలో రజత పతకం, సింగిల్స్‌లో ప్రణయ్ కాంస్యం సాధించిన సంగతి తెలిసిందే.

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	న్యూజిలాండ్	2	2	0	4	+1.95
2.	భారత్	2	2	0	4	+1.50
3.	పాకిస్తాన్	2	2	0	4	+0.92
4.	దక్షిణాఫ్రికా	1	1	0	2	+2.04
5.	ఇంగ్లండ్	2	1	1	2	+0.55
6.	బంగ్లాదేశ్	2	1	1	2	-0.65
7.	ఆస్ట్రేలియా	1	0	1	0	-0.88
8.	శ్రీలంక	2	0	2	0	-1.16
9.	నెదర్లాండ్స్	2	0	2	0	-1.80
10.	ఆఫ్ఘనిస్తాన్	2	0	2	0	-1.90

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68